వాస్తవాలు పలుకు DD9

TGTEL/26/A2635

వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 128 | 19-09-2026 | శనివారం | పేజీలు: 10 | వెల: 3/-

టెండర్.. గోల్ మాల్ !



రూ.300కోట్ల నష్టం జరిగిందని ఆరోపణలు

హెచ్ఆర్డీసీఎల్ లో భారీగా అవకతవకలు

విచారణ జరిపించాలి : సీఎంకు ఎఫ్ఎఫ్జీ లేఖ

హైదరాబాద్, (డీడీ9 వార్త):

హైదరాబాద్ రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్డీసీఎల్) టెండర్లలో భారీగా అవకతకవలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బడా సంస్థల కోసం టెండర్ రూల్స్ మార్చారని పలువురు చిన్న

మిగతా 2లో..



3

మమత వర్గానికి షాక్..

- నందిగ్రామ్‌లో అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ
- నందిగ్రామ్ ఉప ఎన్నిక బరి నుంచి సంచితా ప్రధాన్ తప్పుకొన్నవైనం
- నామినేషన్‌ను ఉపసంహరించుకున్న మమత వర్గం అభ్యర్థి
- సువేందు అధికారితో భేటీ అనంతరం కీలక పరిణామం
- అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ ఉప ఎన్నికలు
- మమత వర్గానికి కొత్త పేరు, గుర్తు కేటాయించిన ఈసీ

సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం
- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్
- కేసీఆర్ కు పుట్టకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ



2

కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి

- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య



2



2

దానం నాగేందర్ రాజీనామా చేయాలి..

- హైకోర్టు తీర్పు నేపథ్యంలో బాజపా డిమాండ్
- సుప్రీంకోర్టుకు వెళ్లకుండా రాజీనామా చేయాలని సూచన
- సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు
- హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్న మహేశ్వర్‌రెడ్డి
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడతామని వెల్లడి
- ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునేవారికి తీర్పు చెంపపెట్టని వ్యాఖ్య
- కాంగ్రెస్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు
- మిగిలిన ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించాలని డిమాండ్
- ఆరు నెలల్లో తీర్పు రావడం ఇదే తొలిసారన్న మాజీ ఎమ్మెల్యే



దానం నాగేందర్‌పై అనర్హత వేటు..

- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ
- స్పీకర్ నిర్ణయాన్ని తప్పుబట్టిన సీజే ధర్మాసనం
- దానం నాగేందర్‌పై అనర్హత వేటు
- బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం
- 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ
- పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు
- దానంపై అనర్హత పిటిషన్లను తిరస్కరించిన స్పీకర్
- మార్చి 11న స్పీకర్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టులో సవాల్
- ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి పిటిషన్లు
- ఖైరతాబాద్ స్థానం ఖాళీగా ప్రకటించాలని స్పీకర్, ఈసీకి ఆదేశాలు

హైదరాబాద్, (డీడీ9 వార్త):

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సీజే ధర్మాసనం తప్పుబట్టింది. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వర్తిస్తుందని స్పష్టం చేసింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు స్పీకర్, ఎన్నికల సంఘానికి హైకోర్టు సమాచారం ఇచ్చింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా విజయం

మిగతా 2 లో..

కేంద్రసాయం కావాలి

- ఎల్ నినోతో ఎంతో దెబ్బతిన్నాం
- కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రంలో వర్షా భావ పరిస్థితులపై కేంద్రానికి వివరించిన సీఎం
- కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో రేవంత్ భేటీ
- అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి
- వ్యవసాయ రంగంలో పెరిగిన విద్యుత్ వినియోగం
- తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా ముందస్తు ప్రణాళిక
- ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- పంటల మార్పిడికి సహకరించాలని కేంద్రానికి వినతి
- 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ ఏర్పాటు
- పీఎంఏవైజీలో మరో 9.56 లక్షల ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి
- సన్నబియ్యం, సన్నవడ్లకు బోనస్ అంశాలను వివరించిన సీఎం



హైదరాబాద్, (డీడీ9 వార్త):

ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. దక్షిణ రాష్ట్రాల వ్యవసాయ సదస్సులో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను సీఎం కలిశారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితర ఉన్నతాధికారులతో కలిసి కేంద్రానికి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని

మిగతా 2లో..



2

భారతీయుల డీఎన్ఏలోనే ధర్మం..

- భారతీయుల డీఎన్ఏలోనే ధర్మం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- ధర్మం మన చర్యలకు దిశానిర్దేశం చేస్తుందని వ్యాఖ్య
- ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యంపై హర్షం
- జెన్‌జీ భజనలపై ఆసక్తి చూపడం సంతోషకరమని వెల్లడి
- మతం, ధర్మం వృద్ధులకు మాత్రమే సంబంధించినవి కావని స్పష్టం
- పదవీవిరమణతర్వాతే ధర్మాన్ని పాటించాలనే భావన సరికాదని వ్యాఖ్య

నా జీవితం తెరిచిన పుస్తకం

- నా భూములు చూసేందుకు కాంగ్రెస్ నేతలు వస్తున్నారన్న హరీశ్‌రావు
- మూడు జిల్లాల నుంచి 3 వేల మంది పోలీసులను ఎందుకు రప్పించారు?
- ముందే చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య
- కాంగ్రెస్ నేతలకు అన్నం పెట్టి తోట చూపించేవాడినని వెల్లడి
- సిద్దిపేట ప్రేమ, ఆప్యాయత, ఆతిథ్యానికి చిరునామా
- తన భూమిని ఉన్నది ఉన్నట్లు చూపించాలని సూచన
- అవాస్తవాలు చెప్పొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు
- తాను కబ్జాలు చేయలేదన్న హరీశ్‌రావు
- తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో వెల్లడించానని స్పష్టం
- తన ఆస్తులు, పనితీరును చూసే ప్రజలు ఏడుసార్లు గెలిపించారని వ్యాఖ్య



02

గంజాయి నిర్మూలనకు ఈగల్ టీమ్స పటిష్ఠ నిఘా

- '2026-2029 మాదక ద్రవ్యాల నియంత్రణ విజన్ డాక్యుమెంట్'పై సమీక్ష
- రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ టీమ్స్‌తో హోంమంత్రి అనిత సమావేశం
- గంజాయి నిర్మూలనలో పురోగతిపై అధికారుల వివరణ
- ఏపీవ్యాప్తంగా 900 గంజాయి హాట్‌స్పాట్ల గుర్తింపు
- జియో ట్యాగింగ్ నిఘాతో ప్రత్యేక చర్యలు
- నాలుగు నెలల్లో 20 వేలకు పైగా కేసుల నమోదు
- ఈగల్ నిఘాతో క్రైమ్ రేట్ 14 శాతం తగ్గిందన్న హోంమంత్రి
- గంజాయి విక్రయాలు, వినియోగంపై సమాచారం కోసం 1972 టోల్‌ఫ్రీ
- 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు
- భావితరాల భవిష్యత్తు కోసమే ఈగల్ టీమ్ ఏర్పాటు చేశామని వెల్లడి

ELITE ACTION GROUP FOR DRUG LAW ENFORCEMENT

హైదరాబాద్, (డీడీ9 వార్త):

'2026-2029 మాదక ద్రవ్యాల నియంత్రణ విజన్ డాక్యుమెంట్' అమలుపై హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. ఈగల్ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ఈగల్ టీమ్స్‌తో

మిగతా 2 లో..

టీజీఎస్ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల

- ఎనిమిదేళ్ల తర్వాత గుర్తింపు సంఘం ఎన్నికలకు షెడ్యూల్
- ఈనెల 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- అక్టోబరు 9న పోలింగ్
- అక్టోబరు 17న ఫలితాల వెల్లడి
- 2016 జులై 19న చివరిసారిగా ఎన్నికలు
- 2018లో జరగాల్సిన ఎన్నికలు వాయిదా
- ఎన్నికల్లో గెలిచిన సంఘానికే గుర్తింపు
- రీజియన్, రాష్ట్రస్థాయిలో వేర్వేరు ఎన్నికలు
- కార్మిక సమస్యలపై చర్చించే చట్టబద్ధమైన హక్కు
- అధికారి స్థాయి మినహా ఉద్యోగులందరికీ ఓటు హక్కు



హైదరాబాద్, (డీడీ9 వార్త):

తెలంగాణ ఆర్టీసీ (టీజీఎస్ఆర్టీసీ)లో ఎనిమిదేళ్లుగా ఎదురు చూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ఎట్టకేలకు షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. అక్టోబరు 9న ఎన్నికలు నిర్వహించి.. అదే నెల 17న ఫలితాలను వెల్లడించనున్నట్లు అధికారులు

మిగతా 2 లో..

జన్వాడ ఫామ్‌హౌస్ నాది.. కేటీఆర్‌కు సంబంధం లేదు

- జన్వాడ ఫామ్‌హౌస్ తనదేనని స్పష్టం చేసిన యజమాని ప్రదీప్ రెడ్డి
- కేటీఆర్‌కు కేవలం లీజుకు మాత్రమే ఇచ్చానని వెల్లడి
- ఫామ్‌హౌస్ కు సంబంధించి ఎలాంటి భూ వివాదాలు లేవని స్పష్టీకరణ
- రాజకీయ పార్టీల నేతలు తనిఖీకి రావడం సరికాదని వ్యాఖ్య
- చట్టప్రకారం ఏ విచారణకైనా సహకరిస్తానని హామీ

హైదరాబాద్, (డీడీ9 వార్త):

రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైన జన్వాడ ఫామ్‌హౌస్ వివాదంపై దాని యజమాని ప్రదీప్ రెడ్డి స్పందించారు. ఆ ఫామ్‌హౌస్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎలాంటి సంబంధం లేదని, అది తన వ్యక్తిగత ఆస్తి అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల నేతలు ఫామ్‌హౌస్‌ను సందర్శించాలని యోచిస్తున్నారన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, "జన్వాడలోని ఫామ్‌హౌస్ భూమి నాది. కేటీఆర్, నేను

మిగతా 2లో..

కేసీఆర్, హరీశ్ రావు భూములపై
పూర్తి ఆధారాలు ఉన్నాయి

- **కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి**
- **2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న**
- **తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య**

హైదరాబాద్, (డీడీ9వార్త):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టి నాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

సిద్దిపేట భూముల్లో
కాషాయ జెండాలు పాతుతాం

- **కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం**
- **భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్**
- **కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య**
- **కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ**

హైదరాబాద్, (డీడీ9 వార్త):

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు.

కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయాత్ర' చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు.

దానం నాగేందర్ రాజీనామా చేయాలి..

- **బీజేపీ స్టేట్ చీఫ్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**
- **హైకోర్టు తీర్పు నేపథ్యంలో భాజపా డిమాండ్**
- **సుప్రీంకోర్టుకు వెళ్లకుండా రాజీనామా చేయాలని సూచన**
- **సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు**
- **హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్న మహేశ్వర్‌రెడ్డి**
- **ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడతామని వెల్లడి**
- **ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునేవారికి తీర్పు చెంపపెట్టని వ్యాఖ్య**
- **కాంగ్రెస్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హితవు**
- **మిగిలిన ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించాలని డిమాండ్**
- **ప్రజాస్వామ్య విజయం: చింతల రామచంద్రారెడ్డి**
- **ఆరు నెలల్లో తీర్పు రావడం ఇదే తొలిసారన్న మాజీ ఎమ్మెల్యే**

హైదరాబాద్, (డీడీ9 వార్త):

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైకోర్టు తీర్పు నేపథ్యంలో సుప్రీంకోర్టుకు వెళ్లకుండా తన పదవికి రాజీనామా చేయాలని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

దానం నాగేందర్ ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్న నేపథ్యంలో.. తాము రేపు సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేస్తామని మహేశ్వర్‌రెడ్డి వెల్లడించారు.


ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం భాజపా పోరాడుతుందని ఆయన అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకునే వారికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు వంటిదని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు.

ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరిన మిగిలిన ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్య విజయం: చింతల

హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ తీర్పును ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించారు.

కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్‌కు హైకోర్టు తీర్పు చెంపపెట్టు వంటిదని చింతల వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని పరిరక్షించే తీర్పుగా దీనిని భావిస్తున్నట్లు తెలిపారు. ఆరు నెలల్లో తీర్పు రావడం ఇదే మొదటిసారని చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ తీర్పును అందరి విజయంగా భావిస్తున్నామని అన్నారు.



కేంద్రసాయం కావాలి

మొదటిపేజీ తరువాయి

సీఎం తెలిపారు. తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని వివరించారు.

ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. పంటల మార్పిడిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఇందుకు రాష్ట్రానికి అవసరమైన సహకారం అందించాలని కేంద్ర మంత్రిని కోరారు.

ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించే ఆలోచనతో 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం తెలిపారు.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ (PMAYG) పథకంలో భాగంగా తొలి విడతగా తెలంగాణకు 2 లక్షల ఇళ్లను కేటాయించినందుకు కేంద్ర మంత్రికి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో 11,56,915 మంది అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని గత జూలైలో ఢిల్లీలో కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.

రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్షల ఇళ్లను కూడా కేటాయించాలని ఈ సందర్భంగా శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను సీఎం కోరారు.



దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్నామని రేవంత్‌రెడ్డి వివరించారు. సన్నవడ్ల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.

నా జీవితం తెరిచిన పుస్తకం

- **నా భూములు చూసేందుకు కాంగ్రెస్ నేతలు వస్తున్నారన్న హరీశ్‌రావు**
- **మూడు జిల్లాల నుంచి 3 వేల మంది పోలీసులను ఎందుకు రప్పించారు?**
- **ముందే చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య**
- **కాంగ్రెస్ నేతలకు అన్నం పెట్టి తోట చూపించేవాడినని వెల్లడి**
- **సిద్దిపేట ప్రేమ, ఆప్యాయత, ఆతిథ్యానికి చిరునామా**
- **తన భూమిని ఉన్నది ఉన్నట్లు చూపించాలని సూచన**
- **అవాస్తవాలు చెప్పొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు**
- **తాను కబ్జాలు చేయలేదన్న హరీశ్‌రావు**
- **తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో వెల్లడించానని స్పష్టం**
- **తన ఆస్తులు, పనితీరును చూసే ప్రజలు ఏడుసార్లు గెలిపించారని వ్యాఖ్య**

హైదరాబాద్, (డీడీ9 వార్త): తన జీవితం తెరిచిన పుస్తకమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల పర్యటనపై ఆయన స్పందించారు.సిద్దిపేటకు కాంగ్రెస్ నేతలు వస్తున్నారని, తన భూములు చూసేందుకు వస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఇందుకోసం మూడు జిల్లాల నుంచి సుమారు 3 వేల మంది పోలీసులను రప్పించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు వస్తున్నారని ముందే తనకు చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్యానించారు. వారికి అన్నం పెట్టి తన తోటను కూడా చూపించేవాడినని అన్నారు. కాంగ్రెస్ నేతలు అంతగా భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

సిద్దిపేట అంటేనే ప్రేమ, ఆప్యాయత, ఆతిథ్యానికి చిరునామా అని హరీశ్‌రావు అన్నారు. అంతమంది పోలీసులను పెట్టుకుని రావాల్సిన అవసరం లేదని చెప్పారు. తన భూమిని చూసి ఉన్నది ఉన్నట్లు ప్రజలకు చెప్పాలని సూచించారు. అవాస్తవాలు చెప్పొద్దని అన్నారు.

తాను కబ్జాలు చేయలేదని, ప్రజల సొమ్ముదోచుకోలేదని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. తన ఆస్తులన్నింటినీ అఫిడవిట్‌లో వెల్లడించానని తెలిపారు.

తన ఆస్తులు, పనితీరును చూసే ప్రజలు తనను ఏడుసార్లు గెలిపించారని హరీశ్‌రావు పేర్కొన్నారు. తనపై ఎలాంటి ఆరోపణలు చేసినా వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని అన్నారు.

గంజాయి నిర్మూలనకు ఈగల్ టీమ్స్ పటిష్ఠ నిఘా

మొదటిపేజీ తరువాయి

జూమ్ కాల్ ద్వారా మాట్లాడారు. గంజాయి నిర్మూలనలో ఇప్పటివరకు సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ హోంమంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. భావితరాల బంగారు భవిష్యత్తు కోసమే సీఎం చంద్రబాబు ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి విక్రయాలు, వినియోగంపై ప్రజలు సమాచారాన్ని అందించేందుకు 'బ్రేక్ ద సైలెన్స్' పేరుతో 1972 టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఏపీవ్యాప్తంగా 900 గంజాయి హాట్‌స్పాట్లను గుర్తించి జియో ట్యాగింగ్ నిఘా కొనసాగిస్తున్నట్లు హోంమంత్రి వెల్లడించారు. గత నాలుగు నెలల్లోనే 20 వేలకు పైగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈగల్ టీమ్స్ పటిష్ఠ నిఘాతో రాష్ట్రంలో క్రైమ్ రేట్ 14 శాతం తగ్గిందని అనిత పేర్కొన్నారు. గంజాయి నియంత్రణకు మరింత సమర్థంగా పనిచేసేలా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



టెండర్.. గోల్ మాల్ !

కాంట్రాక్టర్లు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఈ టెండర్లలో సుమారు రూ.300కోట్ల నష్టం జరిగిందని సమాచారం.

2017లో హెచ్‌ఆర్డీసీఎల్..

హైదరాబాద్ నగర పరిధిలో రహదారుల నిర్మాణం, నిర్వహణకు జీహెచ్ఎంసీతో పాటు రోడ్లు, భవనాల శాఖ ఇప్పటికే బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 373 ప్రకారం నగర పరిధిలోని ప్రజా రహదారులు కార్పొరేషన్ పరిధిలోకి వస్తాయి. హైదరాబాద్ పరిధిలో ఆర్‌అండ్‌బీ శాఖకు సుమారు 600 కిలోమీటర్ల రహదారుల నెట్‌వర్క్ ఉంది. ఇప్పటికే రెండు ప్రభుత్వ సంస్థలు రహదారుల నిర్వహణను చేపడుతున్నప్పటికీ, హైదరాబాద్‌లో రహదారుల నిర్మాణం, అభివృద్ధి, నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం 2017లో హెచ్‌ఆర్డీసీఎల్‌ను ప్రత్యేక ప్రయోజన సంస్థ (ఎస్పీవీ)గా ఏర్పాటు చేసింది.

రూ.5 వేల కోట్ల రుణాలు..

హెచ్‌ఆర్డీసీఎల్ ద్వారా ఆయా ఆర్థిక సంస్థల నుంచి రుణాలు సమీకరించి రహదారి పనులు చేపడుతోంది. అయితే సంస్థ ఆర్థిక, పరిపాలనా కార్యకలాపాలపై తగినంత పారదర్శకత లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంస్థ పొందిన రుణాలు, చేసిన ఖర్చులు, చేపట్టిన పనుల వివరాలు రాష్ట్ర బడ్జెట్‌లో స్పష్టంగా ప్రతిబింబించడంలేదు. 2017లో సంస్థ ఏర్పడినప్పటి నుంచి సుమారు రూ. 5వేల కోట్ల మేర రుణాలు పొందింది. అయితే జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టాల్సిన కొన్ని పనులను హెచ్‌ఆర్డీసీఎల్ నిర్వహిస్తోంది. గత ఎనిమిదేళ్లలో సంస్థ చేసిన ఖర్చులపై కాగ్ ద్వారా ఆడిట్ కూడా జరగలేదనే విమర్శలూ లేకపోలేదు.

టెండర్ల రద్దుపై..

హెచ్‌ఆర్డీసీఎల్ ఆధ్వర్యంలో 2025లో రూ.1,500 కోట్ల రుణం తీసుకుని మూడు దశల్లో పనులు చేపట్టింది. మొదటి దశలో పనులకు సంబంధించి కాంట్రాక్టర్లు అంచనాల విలువ కంటే దాదాపు 7 శాతం తక్కువగా టెండర్ బిడ్ దాఖలు చేశారు. రెండో దశలో రూ.2 కోట్ల నుంచి రూ.42 కోట్ల వరకు అంచనా విలువ కలిగిన 13 పనులకు టెండర్లు పిలిచారు. ఈ టెండర్లలో పలువురు చిన్న కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. పోటీ కారణంగా టెండర్ ధరలు అంచనా విలువ కంటే 4 శాతం నుంచి 18 శాతం వరకు తక్కువగా దాఖలు చేశారు. అయితే ఈ టెండర్లను రద్దు చేసి, 13 పనులను పెద్ద ప్యాకేజీలుగా కలిపి, టెండర్ నిబంధనలను మార్చి తిరిగి రెండోసారి టెండర్లు పిలిచారు. అయితే బడా సంస్థల కోసం టెండర్ నిబంధనల్లో మార్పులు చేశారనే విమర్శలున్నాయి. ఫలితంగా చిన్న కాంట్రాక్టర్లకు అవకాశం లేకుండ పోయిందని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

జన్వాడ ఫామ్‌హౌస్ నాది.. కేటీఆర్‌కు సంబంధం లేదు

మొదటిపేజీ తరువాయి

చిన్ననాటి స్నేహితులం. ఆ ఫామ్‌హౌస్‌ను కేటీఆర్‌కు లీజుకు ఇచ్చాను. అంతకుమించి దీనితో ఆయనకు ఎటువంటి సంబంధం లేదు" అని తెలిపారు. ఆ భూమికి సంబంధించి ఎటువంటి వివాదాలు లేవని, అన్ని పత్రాలు చట్టబద్ధంగా, సక్రమంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి గానీ, సంబంధిత అధికారులకు గానీ ఏవైనా అనుమానాలు ఉంటే, తనకు నోటీసులు జారీ చేసి వివరణ కోరవచ్చని ప్రదీప్ రెడ్డి సూచించారు. చట్టపరమైన ప్రక్రియ ద్వారా అవసరమైన అన్ని పత్రాలను సమర్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అయితే, ప్రైవేట్ ఆస్తి వద్దకు రాజకీయ నేతలు వచ్చి తనిఖీలు చేయడం, దీనిని రాజకీయ వివాదంగా మార్చడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. చట్టప్రకారం జరిగే ఎటువంటి విచారణకైనా తాను పూర్తిగా సహకరిస్తానని ప్రదీప్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

దానం నాగేందర్‌పై అనర్హత వేటు

మొదటిపేజీ తరువాయి

సాధించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది.

ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ విచారణ చేపట్టారు. దానం నాగేందర్ చట్టపరంగా పార్టీ ఫిరాయించినట్లు నిరూపించే తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ గత మార్చి 11న నిర్ణయం వెలువరించారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరారని, అనంతరం కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారని వారు పిటిషన్లలో పేర్కొన్నారు.

పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్‌కు అనేక ఆధారాలు సమర్పించినప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.

ఈ పిటిషన్లపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిన సీజే ధర్మాసనం శుక్రవారం తుది తీర్పు వెలువరించింది. కాంగ్రెస్ పార్టీ తరఫున లోక్‌సభ అభ్యర్థిగా దానం నాగేందర్ పోటీ చేసిన నాటి నుంచే ఆయనపై అనర్హత వేటు వర్తిస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు స్పీకర్, ఎన్నికల సంఘానికి తెలియజేసింది.

భారతీయుల డీఎన్ఏలోనే ధర్మం..

- **భారతీయుల డీఎన్ఏలోనే ధర్మం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్**
- **ధర్మం మన చర్యలకు దిశానిర్దేశం చేస్తుందని వ్యాఖ్య**
- **ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యంపై హర్షం**
- **జెన్‌జీ భజనలపై ఆసక్తి చూపడం సంతోషకరమని వెల్లడి**
- **మతం, ధర్మం వృద్ధులకు మాత్రమే సంబంధించినవి కావని స్పష్టం**
- **పదవీ విరమణ తర్వాతే ధర్మాన్ని పాటించాలనే భావన సరికాదని వ్యాఖ్య**
- **గీత, రామాయణం అన్ని వయసుల వారు చదవాలని సూచన**
- **ఆధ్యాత్మిక వారసత్వాన్ని భారత్ కొనసాగించాలని పిలుపు**
- **విశ్వగురువుగా ఎదగాలంటే సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచన**
- **ప్రకృతి, వన్యప్రాణుల పరిరక్షణ కూడా మన బాధ్యతేనన్న భాగవత్**

నేషనల్ బ్యూరో, (డీడీ9వార్త):

భారతీయుల డీఎన్ఏలోనే ధర్మం ఉందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భాగవత్ అన్నారు. ధర్మం భారతీయుల చర్యలకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ఉజ్జయినిలో నిర్వహించిన యువ ధర్మ సంసద్‌లో ఆయన మాట్లాడారు.

ప్రస్తుతం యువత ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటుండటంపై మోహన్ భాగవత్ సంతోషం వ్యక్తం చేశారు. జెన్‌జీ యువత ధర్మం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలపై ఆసక్తి చూపిస్తుండటం సంతోషకరమైన విషయమని అన్నారు.

మతం, ధర్మం అనేవి కేవలం వృద్ధులకు సంబంధించిన అంశాలని కొందరు భావిస్తున్నారని భాగవత్ పేర్కొన్నారు. గీత, రామాయణం వంటి పుస్తకాలను పదవీ విరమణ తర్వాత చదవాల్సినవిగా భావించడం సరికాదన్నారు. ధర్మం, మతం అన్ని వయసుల వారు పాటించాల్సిన జీవన విధానాలని వివరించారు.

ధర్మం భారతీయుల డీఎన్ఏలోనే ఉండి.. మన చర్యలకు దిశానిర్దేశం చేస్తుందనడానికి యువత ఆధ్యాత్మికతపై చూపిస్తున్న ఆసక్తే ఉదాహరణ అని భాగవత్ అన్నారు.

భారత్ విశ్వగురువుగా ఎదగాలంటే పూర్వీకుల నుంచి పొందిన ఆధ్యాత్మిక వారసత్వాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు. ప్రకృతిని, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.

టీజీఎస్ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు.. షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

తెలిపారు.

ఆర్టీసీలో అనేక కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ.. ఎన్నికల్లో గెలిచిన సంఘాలనే గుర్తింపు సంఘంగా పరిగణిస్తారు. ఈ గుర్తింపు సంఘాలు రీజియన్, రాష్ట్రస్థాయిలో ఉంటాయి. రెండు స్థాయిలకు వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు నిర్వహిస్తారు.

కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏలు, సర్వీస్ నిబంధనలు తదితర సమస్యలపై సంస్థ యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చలు జరిపే చట్టబద్ధమైన హక్కు గుర్తింపు సంఘానికే ఉంటుంది. కార్మికుల తరఫున ఒప్పందాలు చేసుకోవడంలోనూ ఈ సంఘం కీలకంగా వ్యవహరిస్తుంది. రీజియన్‌లో పనిచేసే అధికారి స్థాయి ఉద్యోగులు మినహా మిగిలిన ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులందరికీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉంటుంది. గుర్తింపు సంఘం ఎన్నికలు చివరిసారిగా 2016 జులై 19న నిర్వహించారు. అనంతరం



2018లో ఎన్నికలు జరగాల్సి ఉన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం వాటిని నిర్వహించలేదు. తాజాగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఆర్టీసీ కార్మిక సంఘాల్లో ఎన్నికల సందడి మొదలుకానుంది.

పీహెచ్‌సీ ఎదిరలో ఐటీడీఏ పీఓ ఆకస్మిక తనిఖీ..

- **వైద్య సేవలు, మందుల లభ్యతపై సమీక్ష – రోగులతో నేరుగా ఆరా.**

సెప్టెంబర్ 18:డిడి9 వార్త వెంకటాపురం.

ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు ఐటీడీఏ ఎటూరునాగారం ప్రాజెక్టు అధికారి (పీఓ) శుక్రవారం వెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు.

ఆసుపత్రిలోని వివిధ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన పీఓ.. మందుల నిల్వలు, మందుల లభ్యత, ప్రసవాల వివరాలు, ల్యాబొరేటరీ సేవలు, రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణపై వైద్యాధికారి డాక్టర్ ఆశిష్‌ను సమగ్రంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, సిబ్బంది స్పందన ఎలా ఉంది, అవసరమైన మందులు అందుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు, తగిన సంరక్షణ అందేలా వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి తీసుకెళ్లడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్యం, అవసరమైన మందులు, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని పీఓ సూచించారు. ఈ తనిఖీలో వైద్యాధికారి డాక్టర్ ఆశిష్, నర్సింగ్ ఆఫీసర్లు కవిత, సాయి లక్ష్మి, ఫార్మసిస్ట్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.





మమత వర్గానికి షాక్..

- **నందిగ్రామ్‌లో అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ**
- **నందిగ్రామ్ ఉప ఎన్నిక బరి నుంచి సంచితా ప్రధాన్ తప్పుకొన్నవైనం**
- **నామినేషన్‌ను ఉపసంహరించుకున్న మమత వర్గం అభ్యర్థి**
- **సువేందు అధికారితో భేటీ అనంతరం కీలక పరిణామం**
- **అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజీనగర్ ఉప ఎన్నికలు**
- **మమత వర్గానికి కొత్త పేరు, గుర్తు కేటాయించిన ఈసీ**
- **నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తామన్న మమత**
- **భాజపాపై కుట్ర ఆరోపణలు చేసిన మాజీ సీఎం**
- **ప్రజాస్వామ్యానికి చీకటి రోజంటూ మమత వ్యాఖ్యలు**
- **కాంగ్రెస్ అభ్యర్థి మిలాన్ ప్రధాన్ అరెస్ట్**
- **2007 భూసేకరణ వ్యతిరేక ఉద్యమం కేసులో అరెస్ట్ చేసినట్లు కాంగ్రెస్ వెల్లడి**

నేషనల్ బ్యూరో, (డీడీ9 వార్త):

పశ్చిమ బెంగాల్‌లో ఉప ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. నందిగ్రామ్ అసెంబ్లీ ఉప ఎన్నికలో మమతా బెనర్జీ వర్గం తరపున బరిలో ఉన్న సంచితా ప్రధాన్ (దే) తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. శుక్రవారం ఈ పరిణామం చోటుచేసుకుంది.

సువేందు అధికారితో సమావేశమైన అనంతరం సంచితా ప్రధాన్ పోటీ నుంచి తప్పుకోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడానికి ఒక రోజు ముందు ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిణామంపై మమతా బెనర్జీ స్పందించారు. నందిగ్రామ్ నుంచి ఇక తమ వర్గం తరపున మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి మిలాన్ ప్రధాన్‌కు మద్దతు ఇస్తామని తెలిపారు.





భాజపా ప్రతిపక్షాలను అంతం చేయాలని కుట్రలు చేస్తోందని మమత ఆరోపించారు. తన వర్గం నుంచి ఎవరూ పోటీ చేయకుండా అడ్డుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజని ఆమె వ్యాఖ్యానించారు. ఇవి మమత చేసిన రాజకీయ ఆరోపణలు.

ఇదిలా ఉండగా, నందిగ్రామ్ ఉప ఎన్నికలో మమత మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ అభ్యర్థి మిలాన్ ప్రధాన్‌ను పశ్చిమ బెంగాల్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు కాంగ్రెస్ రాష్ట్ర యూనిట్ తెలిపింది. 2007లో భూసేకరణకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలకు సంబంధించిన పాత కేసులో ఆయనను అరెస్ట్ చేసినట్లు కాంగ్రెస్ పేర్కొంది. నందిగ్రామ్‌తోపాటు రెజీనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి అక్టోబర్ 6న ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో నందిగ్రామ్‌లో చోటుచేసుకున్న పరిణామాలు ఎన్నికల సమీకరణాల్లో మరో కీలక మలుపుగా మారాయి.

రోడ్డు కాదు.. మృత్యుకూపం!

- **రామనక్కపేట వద్ద భారీ గుంతలు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం**
- **భద్రాచలం–ఏటూరునాగారం జాతీయ రహదారిపై వెంటనే శాశ్వత మరమ్మతులు చేపట్టాలి:**
- **బిఆర్ఎస్ నేత మాటూరి ఏడుకొండలు**

మంగపేట సెప్టెంబర్ 18డీడీ 9 వార్త

భద్రాచలం-ఏటూరునాగారం జాతీయ రహదారి రామనక్కపేట వద్ద అధ్వానంగా మారి ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాటూరి ఏడుకొండలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ఇసుక లారీలు, భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో రహదారి నిండా భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు.

గుంతలతో నిండిన రహదారిపై ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని, అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరమని ఏడుకొండలు విమర్శించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అధికారులు రహదారి దుస్థితిపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

తూతూమంత్రపు పనులతో సమస్యకు పరిష్కారం కాదు

గతంలో మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా రహదారిపై నామమాత్రంగా పైనపైన మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకున్నారని మాటూరి ఏడుకొండలు ఆరోపించారు. తాత్కాలిక పనులతో సమస్య పరిష్కారం కాదని, కొద్ది కాలానికే మళ్లీ భారీ గుంతలు ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.



ప్రజాధనం ఖర్చు చేసి నాణ్యత లేని పనులు చేపట్టడం వల్ల ప్రభుత్వ ధనం వృథా కావడమే కాకుండా ప్రజల భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతోందని ఆయన పేర్కొన్నారు.

ఇకనైనా మేల్కొనాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రామనక్కపేట వద్ద ఉన్న భారీ గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చాలని, భద్రాచలం–ఏటూరునాగారం జాతీయ రహదారిపై శాశ్వత ప్రాతిపదికన నాణ్యమైన మరమ్మతులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ తరపున మాటూరి ఏడుకొండలు డిమాండ్ చేశారు.

ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే పరిస్థితులు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని, రహదారి పనులను నిర్లక్ష్యం చేస్తే ప్రజల తరపున బిఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని ఉధృతం చేస్తుందని ఆయన హెచ్చరించారు.


వినతిపత్రాలు అందజేస్తున్న దృశ్యం

- **ముంపు మండలాల్లో కోర్టులు ఏర్పాటు చేయాలి**
- **హైకోర్టు న్యాయమూర్తులను కలిసి భద్రాచలం బార్ అసోసియేషన్ వినతి**

భద్రాచలం, సెప్టెంబర్ 18 (డీ డీ 9 వార్త) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పోలవరం ముంపు మండలాల ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయాలని కోరుతూ భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులను కలిసి వినతిపత్రాలు అందజేశారు.. శుక్రవారం హైకోర్టులో బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ జయసూర్య, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్ .హరినాథ్ లను కలిసి ముంపు ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న న్యాయపరమైన, రవాణా ఇబ్బందులను వివరించారు.

పోలవరం జిల్లా పరిధిలోని ఎటపాక లేదా చింతూరు కేంద్రంగా శాశ్వత జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని, అప్పటివరకు వారానికి రెండుసార్లు క్యాంపు కోర్టు నిర్వహించాలని కోరారు. అలాగే ఏలూరు జిల్లా పరిధిలోని కుక్కునూరు కేంద్రంగా క్యాంపు కోర్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరం కోర్టు పరిధిలోని చింతూరు, వీఆర్ పురం, కూనవరం, ఎటపాక మండలాల ప్రజలు న్యాయ సేవల కోసం 160 కిలోమీటర్లకు పైగా ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. దట్టమైన అటవీ ప్రాంతాలు, ప్రమాదకరమైన ఘాట్ రోడ్ల మీదుగా ప్రయాణించాల్సి రావడంతో గిరిజన, గ్రామీణ ప్రజలు ఆర్థికంగా, శారీరకంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని న్యాయమూర్తుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యార్థం ఎటపాక లేదా చింతూరులో శాశ్వత జేఎఫ్‌సీఎం కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు.



పర్యాటక అంశాలపై పోటీలు, విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును..

- **జిల్లాస్థాయి పోటీలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎంపిక..**

సెప్టెంబర్ 18 డిడి9 వార్త వెంకటాపురం.

చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదపై అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడమే యువ టూరిజం కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కోగిల విజయకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం యువ టూరిజం కార్యక్రమంలో భాగంగా 'పర్యాటక ప్రాధాన్యత' అంశంపై ఇంటర్మీడియట్ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. రామప్ప, కోటగుళ్లు వంటి చారిత్రక వారసత్వ సంపద, పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రతిబింబించేలా నృత్యం, రీల్స్, స్కిట్స్, పాటలు, ఫుడ్ ఫెస్టివల్ తదితర విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ సృజనాత్మక ప్రదర్శనలు ఇచ్చారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన విజయకుమార్, సత్యనారాయణ మాట్లాడుతూ పర్యాటక, చారిత్రక అంశాలపై నిర్వహించే ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనా విధానాన్ని, కళా నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి కళాశాలకు, మంగపేట మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కురుమిళ్ల శ్యాం, పి.వి. రామకృష్ణ, తోలేం నరేష్, తిరునగరి హరికృష్ణ, జె. అనిత, ఆకుల సంధ్య, నరిగే సోమనాథ్‌తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



క్షయ రహిత సమాజం కోసం విస్తృతంగా వైద్య పరీక్షలు..

- **క్షయ రహిత సమాజం కోసం విస్తృతంగా వైద్య పరీక్షలు..**
- **62 మందికి వైద్య పరీక్షలు.. 42 మందికి క్షయ నిర్ధారణ పరీక్షలు..**

సెప్టెంబర్ 18: డిడి9 వార్త వెంకటాపురం.

క్షయ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పాపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో శుక్రవారం జాతీయ క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ చందా శిరీష, ఉపసర్పంచ్ సభక సుశీల ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట జ్వరం, తెమడలో రక్తం పడటం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉన్న వారికి ప్రత్యేకంగా తెమడ పరీక్షలు, ఛాతీ ఎక్స్‌రే స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి హాజరైన వారికి రక్తపోటు, మధుమేహ పరీక్షలు కూడా నిర్వహించి, అవసరమైన వారికి నెలవారీ మందులను అందజేశారు. మొత్తం 62 మంది శిబిరంలో పాల్గొనగా, 42 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో HEO కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు మోహన్ కృష్ణ, చిన్న వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం వెంకటరమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి రాంబాబు, టీబీ ఇండియా కోఆర్డినేటర్ రాజు, ఎక్స్‌రే సిబ్బంది సంతోష్, విజయకుమార్, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





అధికారులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

- **తహసీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**
- **మీ సేవా ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం సకాలంలో పరిష్కరించాలి**
- **వృద్ధులు, దివ్యాంగుల ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి**

భద్రాచలం, సెప్టెంబరు 18 (డీ డీ 9 వార్త) :



భద్రాచలం తహసీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ఆయా సెక్షన్లలో జరుగుతున్న పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా దాఖలయ్యే ధ్రువపత్రాల దరఖాస్తులను నిబంధనల ప్రకారం నిర్దీత సమయంలోనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిరగకుండా దరఖాస్తులను సకాలంలో పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు సమర్పించే ఫిర్యాదులు, దరఖాస్తులను అధిక ప్రాధాన్యంతో పరిష్కరించాలని తహసీల్దార్ , సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యాలయ పరిసరాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని నిరంతరం పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తనిఖీ సందర్భంగా తహసీల్దార్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో భద్రాచలం క్రీడాకారిణి సత్తా

- **జావెలిన్ త్రోలో ఎస్కే అమ్రిన్‌కు కాంస్య పతకం**

భద్రాచలం, సెప్టెంబరు 18 (డిడి9 వార్త)

భద్రాచలానికి చెందిన యువ క్రీడాకారిణి ఎస్కే అమ్రిన్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటింది. పాండిచ్చేరిలో సెప్టెంబరు 16 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్ కాంపిటీషన్‌లో జావెలిన్ త్రో విభాగంలో 40.39 మీటర్ల దూరం జావెలిన్ విసిరి కాంస్య పతకాన్ని సాధించింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం నుంచి వచ్చిన అమ్రిన్ పరిమిత వనరుల మధ్యనూ క్రీడలపై ఆసక్తితో నిరంతరం సాధన చేస్తోంది. పట్టుదలతో శ్రమించి జాతీయ స్థాయి పోటీల్లో పతకం సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అమ్రిన్ సాధించిన విజయం భద్రాచలంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని క్రీడాభిమానులు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన ఎస్కే అమ్రిన్‌ను స్థానికులు, క్రీడాభిమానులు, ప్రముఖులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



ఉద్యమ చరిత్రను కార్యకర్తలు

అధ్యయనం చేయాలి

భద్రాచలం, సెప్టెంబరు 18 (డీ డీ 9 వార్త)

మార్క్సిస్టు పార్టీ ఉద్యమ చరిత్ర, పార్టీ విశిష్టతను కార్యకర్తలు అధ్యయనం చేసి ప్రజా సమస్యలపై పోరాటాలను రూపొందించాలని సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధ్యయనం, పోరాటం మార్క్సిస్టు పార్టీకి రెండు కళ్ల వంటివన్నారు. భద్రాచలం పట్టణ సమస్యలపై ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలంలో విలీనం చేయడంతో పాటు కరకట్ట పునర్నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడటమే పార్టీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, బండారు శరత్ బాబు, సున్నం గంగా తదితరులు పాల్గొన్నారు.

జనగామ 22A భూములు, ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ జరపాలి

- **జనగామభూముల రికార్డులు, రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లను పూర్తిగా పరిశీలించాలి**
- **టీపీసీసీ స్పోక్స్‌పర్సన్ నూక కిరణ్ కుమార్ యాదవ్**

జనగామ సెప్టెంబర్ 18 (డిడి9) వార్త

జనగామ జిల్లా పరిధిలోని 22A భూములు, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు సంబంధించిన రికార్డులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని టీపీసీసీ స్పోక్స్‌పర్సన్ నూక కిరణ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

శుక్రవారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, భూముల పాత రికార్డులు, ప్రస్తుత రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, మ్యూటేషన్లు, భూముల బదలాయింపులను పూర్తిస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. “22A జాబితాలో ఉన్న భూములు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా? ప్రభుత్వ, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు సంబంధించిన లావాదేవీలు ఏమైనా జరిగాయా? మ్యూటేషన్లు ఏ ఆధారాలతో జరిగాయి? అనే అంశాలను అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించాలి” అని నూక కిరణ్ కుమార్ యాదవ్ అన్నారు.

ఈ మేరకు జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్‌కు లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేసి, సంబంధిత భూముల రికార్డులను పరిశీలించి సమగ్ర విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు.

పల్లా, ముత్తిరెడ్డి, ఎర్రబెల్లి భూములపై రికార్డులు పరిశీలించాలి

పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులకు సంబంధించిన భూములు, ఆస్తుల రికార్డులను కూడా చట్టపరమైన నిబంధనల ప్రకారం పరిశీలించాలని కోరినట్లు నూక కిరణ్ కుమార్ యాదవ్ తెలిపారు.

“మేము ఎవరి మీద ముందస్తుగా ఆరోపణలు చేయడం లేదు. రికార్డులను పరిశీలించి వాస్తవాలు ఏమిటో అధికారులు తేల్చాలి. ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి” అని ఆయన స్పష్టం చేశారు.



డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ

లకావత్ మాట్లాడుతూ

22A భూముల విషయంలో పూర్తి పారదర్శకతతో విచారణ జరగాలని డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్ అన్నారు.

“ప్రభుత్వ, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారయంత్రాంగంపై ఉంది. భూముల రికార్డులను పూర్తిగా పరిశీలించి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలి. ఏదైనా అక్రమం జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి” అని ఆమె అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో వైటీడీఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, వంగాల కళ్యాణి, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, డీసీసీ స్పోక్స్‌పర్సన్ నరేంద్ర పవర్, ప్రధాన కార్యదర్శి వేమల్ల పద్మ, బానోత్ భాస్కర్, చింతకింది మల్లేష్, ఏలీయా, రామచంద్రం, మున్నీ బేగం, ఏఎంసీ డైరెక్టర్ భూత్రెడ్డి శ్రీలత, బడికె కిష్టయ్య, సర్పంచ్ మహేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ 22ఏ భూములపై వాస్తవాలు వెలుగులోకి తేవాలి: టీపీసీసీ స్పోక్ పర్సన్ నూక కిరణ్ యాదవ్

- **జనగామపదేళ్లలో వందల ఎకరాలు ఎలా? భూముల లెక్క తేల్చాలి**
- **డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ**
- **ఫామ్‌హౌస్‌లు, ధరణి భూములపై లెక్క తేల్చాలి**
- **ఉద్యమ సమయంలో సెంటు భూమి లేని వారికి పదేళ్లలో వందల ఎకరాలు ఎలా వచ్చాయి?**
- **22-ఏ భూములు, ప్రభుత్వ భూములపై సమగ్ర విచారణ జరపాలి**
- **పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**

జనగామ సెప్టెంబర్18(డిడి9) వార్త





ఉద్యమ సమయంలో సెంటు భూమి కూడా లేని వారు పదేళ్ల కాలంలో వందల ఎకరాల భూములకు ఎలా అధిపతులయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూములు, ఫామ్‌హౌస్‌ల విస్తీర్ణం, భూముల కొనుగోళ్లు, బదలాయింపులు తదితర అంశాలపై ప్రజల్లో ఉన్న సందేహాలను అధికారిక రికార్డుల ఆధారంగా నివృత్తి చేయాలని కోరారు. ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించిన ఆస్తులు, అనంతరం జరిగిన ఆస్తుల మార్పుల వివరాలను ప్రజల ముందుంచాలని అన్నారు.

ధరణి, 22ఏ భూములపై సమగ్ర విచారణ

గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ అమలు, వీఆర్వో వ్యవస్థ రద్దు తదితర మార్పుల నేపథ్యంలో భూ రికార్డుల్లో జరిగిన మార్పులపై సమగ్ర పరిశీలన అవసరమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములపై పాత రికార్డులు, ప్రస్తుత రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలు, రెవెన్యూ పత్రాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేట్ భూములకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై చట్టబద్ధమైన విచారణ జరపాలని కోరారు.

“నాలుగువేల ఎకరాల లెక్క చెప్పాలి”

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్‌పర్సన్ నూక కిరణ్ యాదవ్ మాట్లాడుతూ 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నట్లు పేర్కొంటున్న భూముల ప్రస్తుత పరిస్థితిపై స్పష్టత అవసరమన్నారు.

భూముల రికార్డుల్లో జరిగిన మార్పులు, రిజిస్ట్రేషన్లు, యాజమాన్య బదలాయింపులు, రెవెన్యూ రికార్డుల్లో మార్పులను అధికారికంగా పరిశీలించాలని కోరారు.కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూములు, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసర ప్రాంతాల్లోని భూములపై వస్తున్న ఆరోపణలను కూడా రికార్డుల ఆధారంగా పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు లేదా ఇతర నిషేధిత భూములకు సంబంధించి అక్రమాలు జరిగినట్లు విచారణలో నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.

జనగామ భూములపై సమగ్ర సర్వే చేయాలి

జనగామ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేట్ భూములకు సంబంధించిన వివాదాలు, కబ్జా ఆరోపణలు, రికార్డుల మార్పులపై సమగ్ర సర్వే నిర్వహించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.“ప్రతి ఎకరానికి సంబంధించిన పాత రికార్డు, ప్రస్తుత రికార్డు, యాజమాన్య మార్పులు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. భూములపై వచ్చిన ఆరోపణలకు రాజకీయ ఆరోపణలతో కాకుండా అధికారిక రికార్డులతో సమాధానం ఇవ్వాలి” అని వారు పేర్కొన్నారు. భూముల విషయంలో ఎవరి పేరు ఉన్నా, ఎలాంటి రాజకీయ నేపథ్యం ఉన్నా నిష్పక్షపాతంగా రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కాంగ్రెస్ నాయకులు కోరారు.“భూముల లెక్క తేల్చాలి.. ప్రతి ఎకరం భూమికి సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందుంచాలి” అని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్పోక్స్‌పర్సన్ నూక కిరణ్ యాదవ్, వైటీడీఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జగదీష్ చంద్రారెడ్డి, కీసర దిలీప్ రెడ్డి, ఎర్రమల సుధాకర్, పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, ఆర్టీఏ సభ్యుడు అభిగౌడ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మాజిద్ అప్సర్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణ రెడ్డి, మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా చైర్మన్ సీసా ప్రదీప్ యాదవ్,వంగాల కళ్యాణి, డాక్టర్ రాజమౌళి,కౌన్సిలర్ మంత్రి సుమలత, సాధం మనోహర్,మార్కెట్ వైస్ చైర్మెన్ డీసీసీ సెక్రటరీ కొల్లూరి శివ,డీసీసీ స్పోక్ పర్సన్ నరేందర్ పవార్,డిసిసి జనరల్ సెక్రటరీ వేమల్ల పద్మ, బానోతు భాస్కర్, భీంరాజ్, జొన్నగాని కిష్టయ్య, కోటా నాయక్, దూడల సిద్ధయ్య గౌడ్ చింతకింది మల్లేష్,కోళ్ళ రవి గౌడ్,ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ ఏలీయా, సల్ల మహేందర్, కళ్యాణం సమ్మయ్య, దండు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు అనిల్, సిరిపురం గ్రామ సర్పంచ్ చిలువేరి సంపత్,AMC డైరెక్టర్ భూత్రెడి శ్రీలత, బడికె కృష్ణస్వామి,మున్నీ బేగం,మేకల సమ్మయ్య, జాఫర్ షరీఫ్,ఇస్మాయిల్, అజారుద్దీన్,అలీ మొద్దీన్, భిక్షపతి, నరేందర్,ఉమ మహేశ్వరి, రజియా, జోయల్, సుధాకర్ రెడ్డి, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న దృశ్యం

- **వారం రోజుల్లో విద్యార్థులకు యూనిఫాం అందించాలి**
- **ఐటీడీఏ పీవో బి. రాహుల్**

భద్రాచలం, సెప్టెంబరు 18 (డీ డీ 9 వార్త):

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 25వ తేదీలోగా యూనిఫాం అందించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు, హెచ్ ఎంలు, వార్డెన్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి యూనిఫాం పంపిణీ, మౌలిక వసతులపై సమీక్షించారు. యూనిఫాం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత ఏటీడీవోలు, హెచ్ ఎంలు, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలను అధికారులు నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు విద్య, భోజనం, ఆరోగ్యం, మౌలిక వసతుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఏటీడీవోలు, హెచ్ ఎంలు, వార్డెన్లు పాల్గొన్నారు.



విద్యతోపాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

- **సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో బి.రాల్**
- **ఐటీడీఏ పీవో బి. రాహుల్**

భద్రాచలం, సెప్టెంబరు 18 (డీ డీ 9 వార్త) :

పాఠశాల స్థాయిలో విద్యార్థులకు విద్యతోపాటు వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు సమాజంపై కూడా ఉందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. శుక్రవారం భద్రాచలంలోని గురుకులం జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 70వ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను బి. రాహుల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే వారి భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉంటుందన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం సమిష్టిగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు కూడా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో అందుబాటులోకి వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా వినియోగించుకుంటూ మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలానికి అన్ని రంగాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ ప్రత్యేకతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.



వెనుకబడిన వర్గాలు, ఆదివాసీల సంక్షేమానికి రిజర్వేషన్లను 6శాతం నుండి 10 శాతానికి పెంచిన ఘనత కెసిఆర్ దే..

- **మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు అధ్యక్షతన ఘనంగా క్షీరాభిషేకం.**

మణుగూరు. సెప్టెంబర్ 18(డి డి 9వార్త)

వెనుకబడిన వర్గాలు మరియు ఆదివాసీ గిరిజనుల అభ్యున్నతి కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు.గతంలో అమలులో ఉన్న 6% రిజర్వేషన్లు గిరిజనుల వెనుకబాటుతనాన్ని, అభివృద్ధి లేమిని పూర్తిగా తొలగించలేకపోయాయని గమనించి, జనాభా పెరుగుదలకు అనుగుణంగా రిజర్వేషన్లను 10%కి పెంచిన ఘనత ఆయనదే అని పేర్కొన్నారు.

గిరిజన రిజర్వేషన్ల పెంపు పూర్తయి 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ, జిల్లా ప్రజానీకం మరియు గిరిజన సమాజం తరపున కేసీఆర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలం లోని ఆదివాసీలు, శ్రేయోభిలాషులు మరియు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రేగా కాంతారావు మాట్లాడుతూ, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో షెడ్యూల్ తెగల మరియు వెనుకబడిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని ఆయన పేర్కొన్నారు. వాటిలో కొన్నిముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలు:

మా ఊరిలో మా రాజ్యం (తండాల పంచాయతీలు):

దశాబ్దాల తరబడి ఆదివాసీలు కోరుతున్న "మా ఊరిలో మా రాజ్యం" కల నెరవేరుస్తూ, ప్రతి తండా మరియు గూడేన్ని ప్రత్యేక పంచాయతీలుగా మార్చారు. దీనివల్ల అనేకమంది గిరిజనులు, మహిళలు సర్పంచులుగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు.

ఆత్మగౌరవ భవనాలు:

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో బంజారాలు మరియు ఆదివాసీల కోసం వేర్వేరుగా రెండు భారీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించి గిరిజన సమాజానికి అంకితం చేశారు.

పోడు భూములకు పట్టాలు:

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయగా, ఒక్క ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోనే 1.5 లక్షల ఎకరాలకు పట్టాలు అందించారు.

రైతుబంధు & ఉచిత విద్యుత్:

పోడు భూముల రైతులకు తక్షణమే రైతుబంధు, రైతుభీమా పథకాలను వర్తింపజేశారు. అలాగే, రైతుల సాగునీటి సౌకర్యార్థం ₹ 400 కోట్ల నిధులతో ఆదిలాబాద్ నుండి అశ్వారావుపేట వరకు 3ఫేస్ విద్యుత్ లైన్ల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రత్యేక పథకాలను,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన కేసీఆర్ గారికి, బిఆర్ఎస్ పార్టీకి ఆదివాసీ సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలని, రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం గిరిజనులు, పార్టీ శ్రేణులు మరియు ఉద్యమకారులు గట్టిగా నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, పట్టం రాంబాబు, ముత్యంబాబు, ఎర్ర శ్రీనివాస్, అడపా అప్పారావు,తాళ్ళపల్లి యాదగిరి గౌడ్, ఆవుల నరసింహారావు,కాటి బోయిన సుజాత మరియు ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పోలీస్ ఉద్యోగాల్లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి..

- **ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తదితరుల విజ్ఞప్తి.**

మణుగూరు. సెప్టెంబర్ 18(డి డి 9వార్త)

ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న స్థానిక ఆదివాసీ, గిరిజన నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, వెడ్మ బొజ్జు, రాందాస్ నాయక్‌లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని కోరారు.ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ అందజేశారు. అంతకుముందు అసెంబ్లీలోనూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఏజెన్సీ ప్రాంతాల గిరిజన యువతకు పోలీస్ ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు.


2026లో విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ (SCT Civil Constable) నియామక నోటిఫికేషన్‌లో ఏజెన్సీ ప్రాంతాలకు సంబంధించిన పోస్టుల్లో 75 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోవడం వల్ల స్థానిక ఆదివాసీ, గిరిజన నిరుద్యోగ యువతకు నష్టం జరుగుతోందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఏజెన్సీ ప్రాంతాల్లోని స్థానిక గిరిజన యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు గతంలో అమల్లో ఉన్న ప్రత్యేక నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న పోలీస్ నియామక ప్రక్రియలోనూ 75 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోలీస్ సివిల్ కానిస్టేబుల్ నియామకాలకు సంబంధించి G.O.Ms. No.109, తేదీ 17.06.1988, అలాగే Gazette Notification No.49, తేదీ 10.05.2018 ద్వారా ఏజెన్సీ ప్రాంతాల్లో 75 శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు ఉన్న విషయాన్ని లేఖలో ప్రస్తావించారు.

ఏజెన్సీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులు, అక్కడి స్థానిక గిరిజన యువతకు ఉన్న ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడం అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని అన్ని ఏజెన్సీ ప్రాంతాల గిరిజన నిరుద్యోగ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

2026 పోలీస్ నియామక ప్రక్రియలో 75 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా అవసరమైన చర్యలు తీసుకుని, ఏజెన్సీ ప్రాంతాల గిరిజన యువత భవిష్యత్తును కాపాడాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, వెడ్మ బొజ్జు, రాందాస్ నాయక్‌లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు.



కార్మిక కుటుంబాల ఐక్యతకు, స్నేహ పూర్వక వాతావరణం పెంపొందడానికి గణేష్ ఉత్సవాలు దోహదం చేస్తాయి.

- **ఏరియా టి.బి.జి.కె.యస్. వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

మణుగూరు. సెప్టెంబర్ 18(డి డి 9వార్త)

సింగరేణి వంటి కష్టతరమైన, ప్రమాదాలతో కూడిన పారిశ్రామిక రంగంలో విధులు నిర్వహించే కార్మికులు, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో, భద్రతతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కులమతాలకు అతీతంగా కార్మిక వాడల్లో కార్మిక కుటుంబాలందరూ ఐక్యంగా కలిసి గణనాథుని ఉత్సవాలను అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం సంతోషకరమైన విషయమని ఏరియా టి.బి.జి.కె.యస్. వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి కార్మిక వాడ బాంబే కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి వీధిలో శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడిని శుక్రవారం ఆయన దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, లోకకళ్యాణార్థం, సింగరేణి ఉద్యోగుల రక్షణార్థం, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ గణనాథుడిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో పాటు అన్నప్రసాద వితరణ చేపట్టడం అభినందనీయమన్నారు. ఇందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సామూహిక ఉత్సవాల ద్వారా కార్మిక వాడల్లో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకారం మరింత పెంపొందుతాయని ఆయన అన్నారు. గనులు, వివిధ డిపార్ట్‌మెంట్లు, వేర్వేరు షిఫ్టుల్లో విధులు నిర్వహించే కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఒకే వేదికపై కలుసుకుని ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా పరస్పర స్నేహభావం బలపడుతుందని తెలిపారు.

కార్మికుల మధ్య ఐక్యత, పరస్పర సహకారం పెరగడం సింగరేణి సంస్థలో సానుకూలమైన వాతావరణానికి దోహదపడుతుందని, తద్వారా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధనకు కూడా పరోక్షంగా తోడ్పడుతుందని నాగెల్లి పేర్కొన్నారు.

గణేష్ నిమజ్జన వేడుకలను కూడా ప్రతి ఒక్కరూ అత్యంత భక్తిశ్రద్ధలతో, అపశ్రుతులకు తావులేకుండా, రక్షణ నియమాలను పాటిస్తూ నిర్వహించాలని ఆయన కోరారు. గణనాథుని ఆశీస్సులతో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, సుద్దాల సంపత్ కుమార్, బుద్దుల ప్రవీణ్, రాజేందర్, అనిల్, మస్తాన్, గుగులోత్ రమేష్ నాయక్, రమేష్ బాబు, గసుకుల రమేష్, సర్వేష్, కోడి ప్రవీణ్, కల్యాణ్, అజ్మీరా అశోక్, పేర్ల శ్రీను, వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.





పీవో రాల్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నాగమణి

- **బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా దనసరి నాగమణి**

భద్రాచలం, సెప్టెంబరు 18 (డీ డీ 9 వార్త)



భద్రాచలంలోని బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ గా దనసరి నాగమణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్ చార్జి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన భ్రవాని ఆమెకు బాధ్యతలను అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రిన్సిపాల్ ధనసరి నాగమణి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ ఆమెను అభినందించి, కళాశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

భద్రాచలంలో 150 కేజీల గణేష్ మహా లడ్డూ

- **భక్తులకు ప్రసాదంగా పంపిణీ**

భద్రాచలం, సెప్టెంబర్ 18 (డీ డీ 9 వార్త):



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా భద్రాచలం పాత మార్కెట్‌లో 150 కేజీల భారీ గణేష్ మహా లడ్డూను భక్తులకు ప్రసాదంగా సమర్పించారు. స్థానిక పాత మార్కెట్ గణేష్ ఉత్సవ కమిటీ, దుర్గా స్వీట్స్ బిర్రు సుధాకర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సుమారు రూ.50 వేల విలువైన లడ్డూను కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్ ప్రొప్రైటర్ బొజ్జా సాయికిరణ్-ప్రణీత దంపతులు దాతలుగా అందించారు. అనంతరం గణనాథుడిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు మహా లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భారీ లడ్డూను చూసేందుకు భక్తులు ఆసక్తి చూపించారు.

జనగామ18వ వార్డులో రూ.5లక్షలతో స్పాచ్ రోడ్డు పనులు షురూ

జనగామ, సెప్టెంబర్ 18(డిడి9) వార్త

జనగామ పట్టణంలోని 18వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి మంజూరైన రూ.5 లక్షల నిధులతో స్పాచ్ రోడ్డు పనులు చేపట్టారు. 18వ వార్డు కౌన్సిలర్ గోపగాని సుగుణాకర్ ఆధ్వర్యంలో వార్డులోని అవసరమైన ప్రాంతాలను గుర్తించి రోడ్డు మరమ్మతు, అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకే ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.



హాస్టల్‌లో అసభ్య ప్రవర్తనపై భగ్గుమన్న పీడీఎస్‌యూ!

- **విద్యార్థినులను బెదిరిస్తున్నారంటూ ఆరోపణలు.. వార్డెన్, ANMను సస్పెండ్ చేయాలని డిమాండ్**
- **ర్యాలీ, ధర్నా.. స్పందించిన ఐటీడీఏ అధికారులు**

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 18(డీడీ9 వార్త):

భద్రాచలంలోని ఎస్టీ బీఎంహెచ్ బాలికల హాస్టల్‌లో విద్యార్థినుల పట్ల వార్డెన్, ఏఎన్ఎం వ్యవహరిస్తున్న తీరుపై ఆరోపణలు వెల్లువెత్తాయి. విద్యార్థినులతో అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడటంతోపాటు, తమ సమస్యలను ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారంటూ పీడీఎస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివప్రశాంత్ ఆరోపించారు.

ఈ వ్యవహారంపై విద్యార్థినులు, విద్యార్థి సంఘ నాయకులు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థినుల భద్రత, గౌరవానికి భంగం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఐటీడీఏ అధికారుల స్పందన

విద్యార్థుల ఆందోళనపై ఐటీడీఏ అధికారులు స్పందించారు. ధర్నా ప్రాంతానికి చేరుకుని విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థినుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు స్పందించిన డీడీకి పీడీఎస్‌యూ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

నిష్పక్షపాత విచారణ జరపాలి

విచారణ పూర్తయ్యే వరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న వార్డెన్, ఏఎన్ఎంను విధుల నుంచి సస్పెండ్ చేయాలని శివప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా ఘటనపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారు. ఫిర్యాదు చేసిన విద్యార్థినులపై ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకోకుండా వారికి పూర్తి భద్రత కల్పించాలని అన్నారు.

హాస్టల్‌లో విద్యార్థినుల సమస్యలు, ఫిర్యాదులను గోప్యంగా స్వీకరించే ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలితే నిబంధనల ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, హాస్టల్‌లో విద్యార్థినులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలని కోరారు.





రూ.1.50 కోట్లతో అన్ని పంచాయతీల్లో సీసీ కెమెరాలు: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ, సెప్టెంబర్ 18(:డిడి9) వార్త

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ లతో కలిసి సీసీ కెమెరాల ఏర్పాటుపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ. 1.50 కోట్లు మంజూరయ్యాయని, రాష్ట్రంలోనే తొలిసారిగా జనగామ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల వద్ద రెండు కెమెరాల చొప్పున ఏర్పాటు చేస్తామన్నారు. మొదటి దశలో మండలాల వారీగా: బచ్చన్నపేట 56, నర్మెట్ట 38, తరిగొప్పుల 34, జనగామ రూరల్ 167, లింగాల ఘనపురం 54, రఘునాథపల్లి 84, చిల్పూర్ 42, ఘనపూర్ స్టేషన్ 38, జఫర్ గడ్ 46, పాలకుర్తి 80, కొడకండ్ల 46, దేవరుప్పుల 68 కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం, జీవో నెం. 52 ప్రకారం ఈటెండర్ ద్వారా పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీపీఓ వెంకట్ రెడ్డి, ఏసీపీలు భీమ్ శర్మ, నర్సయ్య, పోలీసు అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్లు వెంకటేశ్వర్లు, ఫణి కిశోర్, ఎస్టాచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.



బయ్యక్కపేట గ్రామ శివారు వట్టివాగు సమీపంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు 50 నుండి 55 సంవత్సరాలు

- **అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు,**
- **శవ పరీక్ష నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన నార్లపూర్ పోలీసులు.**

తాడ్వాయి డిడి9 వార్త



ఆమ్యుతుడు తెల్ల లుంగీ పచ్చ అంచు గలది మరియు నీలం రంగు టవల్ ధరించి ఉన్నాడు. పైఫోటోలో ఉన్న మృతుడి వివరాలు తెలిసిన వెంటనే నార్లపూర్ పోలీసులకు సమాచారం అందించగలరని పోలీసుల విజ్ఞప్తి. వివరాలు తెలుసుకున్న పిదప 8712670131(SI Narlapur),8712670132(PS), నెంబర్లకు సమాచారం అందించగలరు.

క్రైస్తవ యువతకు ఉచితంగా 'ఏఐ' శిక్షణ

నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 18(డీడీ9 వార్త):

క్రైస్తవ మైనారిటీ నిరుద్యోగ యువతకు 'జెనరేటివ్ ఏఐ / ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్' అంశాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోని ఐటీ టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ పూర్తి చేసి, 18 నుంచి 33 ఏళ్ల వయస్సు ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ మెమోల జిరాక్స్ ప్రతులు, బాప్టిజం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తరగతులు సెప్టెంబరు 28 నుంచి ప్రారంభమవుతాయని, వివరాలకు 9666072091, 7013675052 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

జనగామపల్లాపై ఆరోపణలు చేసే ముందు కాంగ్రెస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలి

- **జనగామధైర్యముంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**
- **జనగామలో పల్లా రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదుబీఆర్ఎస్ హయాంలోనే జనగామలో అనేక అభివృద్ధి పనులుమార్కెట్ మాజీ చైర్మన్ సిద్ధి లింగం**

జనగామ సెప్టెంబర్ 18(డిడి9) వార్త

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిపై ఆరోపణలు చేసే ముందు కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మవిమర్శ చేసుకోవాలని మార్కెట్ మాజీ చైర్మన్ సిద్ధి లింగం అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిద్ధి లింగం మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి మంచి పేరున్న నాయకుడని, నిత్యం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటున్నారని పేర్కొన్నారు.

రైతులు, యువకులు తమ సమస్యలపై నిరసనలు తెలిపేందుకు వెళ్తే వారిని పోలీస్ స్టేషన్లలో పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులకు అభివృద్ధి పనులు చేయించాలనే చిత్తశుద్ధి ఉంటే సంబంధిత మంత్రులతో మాట్లాడి పనులు చేయించుకోవాలని సూచించారు.

సీతక్క జనగామకు వచ్చి రూ.17 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని చెబుతున్నారని, అసలు ఎక్కడ, ఏఏ పనులకు ఎంత నిధులు ఖర్చు చేశారో పూర్తి నివేదికను ప్రజల ముందు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జనగామలో రోడ్ల విస్తరణ, మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, బతుకమ్మ కుంట తదితర అనేక అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిపై ఆరోపణల్లో నిజం ఉంటే ధైర్యంగా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. జనగామ నియోజకవర్గంలో పల్లా రూపాయి కూడా దుర్వినియోగం చేయలేదని, విద్యా, వైద్య రంగాల్లో సేవలు అందిస్తూ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్నారని స్పష్టం చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

అనవసర విమర్శలు మానుకుని ప్రజాసేవపై దృష్టి పెట్టాలి బీఆర్ఎస్ హయాంలో జనగామలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలుజనగామ మున్సిపాలిటీకి ఐదేళ్లలో మూడు ప్రభుత్వ అవార్డులు

రూ.17 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులపై నివేదిక విడుదల చేయాలి

మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోకల జామున

కాంగ్రెస్ నాయకుల అనవసర విమర్శలు చేయకుండా ప్రజాసేవలో ముందుండి ప్రజలకు న్యాయం చేయాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోకల జామున సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని, ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జనగామలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ, డివైడర్ల ఏర్పాటు, స్ట్రీట్ లైట్లు, చెట్ల పెంపకం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు వంటి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. జనగామకు మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ తీసుకురావడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.జనగామ మున్సిపాలిటీకి గత ఐదేళ్లలో ఒక కేంద్ర ప్రభుత్వ అవార్డు, రెండు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు లభించాయని ఆమె గుర్తు చేసారు. ఈ అవార్డులు పాలకవర్గం, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజల సహకారంతో సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయకుండా సక్రమంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి తీసుకొచ్చిన CT స్కాన్ యంత్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారుసీతక్క జనగామకు వచ్చి రూ.17 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేశామని చెబుతున్నారని, ఆ నిధులతో చేపట్టిన పనులు ఏమిటో, ఎక్కడ ఎంత ఖర్చు చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వెంటనే ప్రారంభించి పేద వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

గ్రామకంఠం భూములపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి



50, 60 ఏళ్లుగా ఉన్న ఇళ్లను 22Aలో పెట్టడంతో ప్రజలకు ఇబ్బందులు

ఇళ్లపై రుణాలు, రిజిస్ట్రేషన్లకు అవరోధాలు ఏర్పడుతున్నాయిఅవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టడం సరికాదు

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సురేష్ రెడ్డి

1954 నుంచి గ్రామకంఠం పరిధిలో ఉన్న భూములు, ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సురేష్ రెడ్డి కోరారు. గ్రామకంఠం కింద ఉన్న ప్రైవేట్ ఇళ్లకు సాధారణంగా సర్వే నంబర్లు ఉండవని, అలాంటి ఇళ్లను ప్రస్తుతం నిషేధిత జాబితా (22A)లో చేర్చడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

50, 60 ఏళ్లుగా ప్రజలు నివాసం ఉంటున్న ఇళ్లను 22A జాబితాలో చేర్చడంతో ఆయా ఆస్తులపై బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారని తెలిపారు. సొంత అవసరాల కోసం ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

గ్రామకంఠం భూములకు సంబంధించి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిశీలించి, ప్రజలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు నివసిస్తున్న ఇళ్ల విషయంలో ఏర్పడిన సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామకంఠం భూములు, 22A నిషేధిత జాబితాకు సంబంధించిన పూర్తి విషయ పరిజ్ఞానం, స్పష్టత లేకుండా కాంగ్రెస్ నాయకులు ప్రెస్‌మీట్లు పెట్టి మాట్లాడటం సరికాదని విమర్శించారు. ముందుగా సమస్యపై పూర్తి అవగాహన కల్పించుకుని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని సూచించారు.

అభివృద్ధిపై అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదు

జనగామ అభివృద్ధిపై అవగాహన లేకుండా డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడటం సరికాదనీ బీఆర్ఎస్ నాయకురాలు అనిత అన్నారు.

నియోజకవర్గంలో గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.

2014 నుంచి జనగామలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. జనగామ కలెక్టరేట్, మెడికల్ కాలేజీ, స్ట్రీట్ లైట్లు, డివైడర్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో బీఆర్ఎస్ ప్రభుత్వం కీలకంగా పనిచేసిందని పేర్కొన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు విద్యా, వైద్య రంగాల్లో స్వశక్తితో సేవలు అందిస్తూ ప్రజలకు వివిధ సందర్భాల్లో అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి సహాయం చేయడంలో ఆయన ముందుంటారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ నాయకులు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని అనిత అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు జనగామ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వాస్తవాలను ఆధారాలతో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు, కౌన్సిలర్లు ఉడుగుల కిష్టయ్య, సెవెళ్ల మధు సూదన్, పానుగంటి సువార్త, ఏనుగుందుల అనూష కిష్ణ, సందుపట్ల మంజుల, మాజీ కౌన్సిలర్లు ముస్త్యాల దయాకర్, ఉల్లెంగుల నర్సింగ్, నాయకులు మామిడాల రాజు, దామెర రాజు, రామకృష్ణ, గుర్రం నాగరాజు, ఉల్లెంగుల సందీప్, కొమ్మురాజు, అస్లాం తదితరులు పాల్గొన్నారు.





ఇదేం ఆసుపత్రి బాబోయ్,,,!

- **కన్నీరు పెట్టుస్తున్న కన్నాయి**
- **గూడెం ఆసుపత్రి,,,ఆసుపత్రి తలుపులు తెరిచే ఉంటాయి...**
- **వైద్యులు మాత్రం రారు,స్టాప్ కూడ ఉండరు,,,**
- **జబ్బుతో వస్తే.. డాక్టర్ కోసం ఎదురుచూపులే.,,.**
- **చివరికి ఏటూరునాగారం ఆసుత్రికి పరుగులే,,,**
- **వారంరోజులుగా వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేరు,,,,**
- **అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు**

ఏటూరునాగారం క్రైం, డి.డి.9 వార్త, సెప్టెంబర్ 17:

వైద్యం కోసం వస్తే వైద్యులు ఉండరు ఆసుప త్రి తలుపులు తెరిచి ఉంటాయి లోపల వైద్య సిబ్బంది మాత్రం కనిపించరు..! ఇదే పరిస్థితి ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం పీహెచ్సీ లో నెలకొన్నదని స్థానికులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న వేళ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యు లు,సిబ్బంది అందు బా టులో లేకపో వడంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమ వుతోంది. కన్నా యిగూడెం పరిసర గిరిజన గ్రామాల నుంచి రోజూ సుమారు 10 నుంచి 100 మంది వరకు రోగులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తుంటారని స్థానికులు చెబుతున్నారు.డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి సీజనల్ వ్యాధులతో పాటు ప్రమాదాలు జరిగిన ప్పుడు కూడా ఈ ఆసుప త్రినే ఆశ్రయిస్తుంటారు,కాని అయితే వైద్యులు అందు బాటులో లేకపోతే రోగులు ఏటూరునా గారంలోని పెద్దాసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వాపోతున్నారు.

తలుపులు తెరిచి .. వైద్యులు మాత్రం ఎక్కడ..?

ఆసుపత్రి తెరిచి ఉన్నప్ప టికీ వైద్యు లు,సిబ్బం ది కనిపించక పోవడంతో రోగు లు గంటల తరబడి వైద్యు ల కోసం ఎదురు చూడాల్సి వస్తోం దని స్థానికులు ఆరోపి స్తున్నారు. తెలియక వైద్యం కోసం వచ్చిన రోగులకు చివరికి ఏటూ రునాగారం వెళ్లాలని ఇతరులు చెప్పే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు లోతట్టు గ్రామాల నుంచి కన్నాయిగూడెం చేరుకోవ డమే కష్టంగా ఉంటుందని, అనారోగ్యంతో బాధప డుతున్న సమయంలో మరో ప్రాంతానికి వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని గిరి జనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వారంరోజులుగా ఇదే పరిస్థితా...?

కన్నాయిగూడెం పీహెచ్సీ లో వారంరోజులుగా వైద్యులు అందుబాటులో లేరని,సిబ్బంది కూడా విధులకు హాజరు కావడం లేదని స్థానికులు ఆరో పిస్తున్నారు.ఆసుపత్రిలో బెడ్లు, అంబులెన్స్ వంటి సౌకర్యా లు ఉన్నావైద్య సేవలు అందించే వారు లేకపోతే వాటి ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి కీలక మైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇలాంటి పరిస్థితి నెలకొంటే అత్యవసర సమయాల్లో రోగుల పరిస్థి తి ఏమిటని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?




ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన అధికారులు క్షేత్రస్థా యిలో పర్యవేక్షణ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారు లు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి వాస్తవ పరిస్థి తులను పరిశీలిం చాలని కోరుతున్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ స్థాయి అధికా రులు ఏజెన్సీ ప్రాంతంలోని ఆసుప త్రులను క్రమం తప్ప కుండా సందర్శించి వైద్య సేవల పరిస్థితిని పరిశీలిం చాల్సిన అవసరం ఉందని గిరిజన సంఘాల ప్రతిని ధులు పేర్కొంటున్నారు రు .అధికారుల పర్య వేక్షణ కేవలం జిల్లా కేంద్రా నికే పరిమితం కాకుం డా మారు మూల గిరిజన ప్రాం తాల వరకు విస్తరిం చాలని కోరు తున్నారు.

అధికారులు స్పందించకపోతే ఆందోళన చేస్తాం....!!

కన్నాయిగూడెం పీహెచ్సీ సమస్యపై అధికా రులు వెంటనే స్పందించకపోతే ఆందోళన చే పడతామని బీజేపీ నాయకులు పళ్లబుచ్చయ్య హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన విలే కరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్ర జలకు వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ అధికారులపై ఉందన్నారు.కన్నాయిగూడెం ఆసుపత్రిని కలెక్టర్,ఐటీడీఏ అధికారులు,వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో వైద్యులను నియమించి,సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే వైద్యులు కనిపించకపోవడం.. సిబ్బంది అందుబాటులో లేకపోవడం చివరికి మరో ఆసుపత్రికి పరుగులు తీయాల్సి రావడం ఎంతవ రకు సమంజసం..? అని అన్నారు.

ప్రాణాలతో చెలగాటం ఆడకుండా తక్షణ చర్యలు తీసు కోవాలి...

సీజనల్ వ్యాధులు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కన్నాయిగూడెం పీహెచ్సీలో వైద్యులు,సిబ్బందిని అందుబాటులో ఉంచి ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించా లని స్థానికులు కోరుతున్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆసుపత్రి నిర్వహణపై సమగ్రంగా పరిశీలన చేసి లోపాలను సరిది ద్దకపోతే ప్రజా ఆందోళన తప్పదని హెచ్చరి స్తున్నారు.

ప్రీ ప్రైమరీ నియామకాలపై అనుమానాల మబ్బులు!

- **నియామకాలు సక్రమమా.. అక్రమమా?**
- **ఒకరికి ఉత్తర్వులు.. మరొకరికి అవకాశం..**
- **త్రి సభ్య కమిటీ అధికారుల మౌనంపై ప్రశ్నలు**

బోనకల్, సెప్టెంబర్ 18, (డీడీ9 వార్త):

బోనకల్ మండలంలో ప్రీ ప్రైమరీ నియామ కాల వ్యవహారం రోజురోజుకూ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఒక అభ్యర్థికి నియామక ఉత్త ర్వులు జారీ చేసి, సుమారు రెండు నెలలపాటు విధులు నిర్వహించిన అనంతరం అదే పోస్టుకు మరో అభ్యర్థికి అవకాశం కల్పించడంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మార్పుకు అసలు కారణమేంటి? మొదట నియామకం పొందిన అభ్యర్థి విషయంలో అభ్యంతరం ఎప్పుడు వచ్చింది? ఎవరి నిర్ణయం మేరకు ని యామకంలో మార్పు జరిగింది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ధ్రువపత్రాల పరిశీలన జరిగిందా?:

నియామకానికి ముందే అభ్యర్థుల విద్యార్హత లు, ధ్రువపత్రాలను పూర్తిగా పరిశీలించారా? పరిశీలించిన తర్వాతే నియామక ఉత్తర్వులు ఇచ్చారా? లేక పరిశీలన పూర్తికాకముందే నియామకం చేపట్టారా? అన్నది స్పష్టం కావాల్సి ఉంది. ముందుగానే పరిశీలన జరిగి ఉంటే.. రెండు నెలల తర్వాత అభ్యంతరం రావడానికి కారణమేంటి? అనే ప్రశ్నలు అభ్యర్థుల నుంచి వినిపిస్తున్నాయి.

1:3 రేషియో ఎంపికపై స్పష్టత ఏది?


ప్రీ ప్రైమరీ పోస్టులకు 1:3 రేషియోలో అభ్యర్థుల ఎంపిక నిజంగానే జరిగిందా? ఎంపిక ప్రక్రియ మొత్తం త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వ హించారా? కమిటీ సభ్యులు అభ్యర్థుల మెరిట్, అర్హతలు, ధ్రువపత్రాలను పరిశీలించారా? ఎంపికకు సంబంధించిన రికార్డులు, మెరిట్ జాబితా, కమిటీ నిర్ణయాలను అధికారులు వె ల్లడించాల్సిన అవసరం ఉంది.

నియామకాల వెనుక తప్పిదం ఎవరిది?

ఒకరికి నియామక ఉత్తర్వులు ఇచ్చి విధులు నిర్వహించే అవకాశం కల్పించిన తర్వాత అదే పోస్టులో మరో అభ్యర్థికి అవకాశం కల్పించా ల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? మొదటి ని యామకంలో తప్పిదం జరిగితే దానికి బాధ్యత ఎవరిది? తప్పిదం లేకపోతే నియామకంలో మార్పు ఎందుకు? అనే ప్రశ్నలకు సమాధానా లు రావాల్సి ఉంది.

విద్యాశాఖ అధికారి మౌనం ఎందుకు?

ఈ వ్యవహారంపై అభ్యర్థులు, తల్లిదండ్రులు, ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారి నుంచి పూర్తి స్థాయి వివరణ రావాల్సి ఉంది. నియామక ప్రక్రియ నిబంధనల ప్రకారమే జరిగిందా? ఎక్కడైనా విధివిధానాల్లో లోపాలు చోటుచేసు కున్నాయా? అన్న విషయాలపై సమగ్ర విచారణ



జరిపి వాస్తవాలను వెల్లడించాలని అభ్యర్థులు కోరుతున్నారు.

నియామక ప్రక్రియకు సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించి, 1:3 ఎంపిక విధానం, త్రిసభ్య కమిటీ పాత్ర, ధ్రువపత్రాల పరిశీలన, నియామక మార్పుకు కారణాలను అధికారులు బహిర్గతం చేస్తారా? అనేది వేచి చూడాలి.

మట్టి తవ్వకాలకు ముడుపులా.. అనుమతులా..?

- **అక్రమార్కులపై మైనింగ్ అధికారుల చర్యలేవి..?**
- **పలుచోట్ల తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోని వైనం..**
- **పర్మిషన్ ఉంటే బయటపెట్టండి.. లేకపోతే చర్యలు తీసుకోండి.**
- **ప్రతిసారీ మౌనం వహించకుండా తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలి**

శాయంపేట,సెప్టెంబర్ 18, డి డి 9 వార్త

ప్రభుత్వ వనరులు చెరువులు ప్రభుత్వ భూములు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యతగా మైనింగ్ అధికారులు పనిచేయాల్సి ఉంటుంది కానీ హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మట్టి తవ్వకాలు, అక్రమంగా మట్టి తరలింపుల పై వరుసగా ఆరోపణలు వస్తున్నామైనింగ్ శాఖ అధికారులు స్పందించకపోవడంపై మండల ప్ర జల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. మండలంలోని పలుచోట్ల మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు పరిశీలన చేస్తున్నారా..? నిబంధ నల ప్రకారం అనుమతులు ఉన్నాయా..? అను మతులు లేకుంటే చర్యలు ఎందుకు కనిపించ డం లేదన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

సీతకుంటలో మట్టి తరలింపు లో ఇప్పటివరకు అధికారులు స్పందన ఏది...?

కొద్ది నెలల క్రితం సీతకుంట ప్రాంతంలోని ప్రభు త్వ భూమిలో తప్పుడు పత్రాలు చూపిస్తూ ఇల్లు నిర్మించేందుకు ప్రయత్నించడంతో పాటు ట్రాక్ట ర్ల ద్వారా మట్టి తరలించిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ వ్యవహారంపై నాడు నేడు పత్రికలో కథనాలు ప్రచురితం కావడంతో రెవెన్యూ అధి కారులు స్పందించి ఆ భూమి ప్రభుత్వ భూమిగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అదే ప్రభుత్వ భూమి లో మట్టి తరలింపునకు మైనింగ్ శాఖ నుంచిఏమైనా అనుమతులు ఉన్నాయా..? ఉంటే ఎవరి పేరుతో,ఎంత పరిమాణంలో మట్టి తరలిం చేందుకు అనుమతి ఇచ్చారు..? అనే విషయాలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వ భూమిలో మట్టి తరలింపు జరిగినట్లు అధికారులు గుర్తించినట్లయితే సంబంధిత శాఖ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారా..? అన్నదీ ప్రశ్నార్థకంగానే ఉంది.

గోకుంటలో మళ్లీ మట్టి తవ్వకాలు..

తహరాపూర్ గ్రామంలోని గోకుంట చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆరోపణ లు గతంలోనూ వెలువడ్డాయి. అప్పట్లోనూ పలు వార్తా కథనాలు వచ్చినప్పటికీ సంబంధిత అధి కారులు ఏ మేరకు పరిశీలన చేశారో,ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు స్పష్టత లేదు. తాజాగా మరోసారి అదే గోకుంట చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. అయినప్పటికీ మైనింగ్ శాఖ నుంచి స్పష్టమైన ప్రకటన లేకపోవడం,అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని వెల్లడించకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నిసార్లు మట్టి తవ్వకాలపై ఆరోపణలు వస్తున్న, వార్త కథనాలు వెలువడుతున్న మైనింగ్ అధికారులకు ముడుపులు అందుతున్నాయో ఏమో అందుకే అధికారులు రంగంలోకి దిగడం లేదంటూ మండల వ్యాప్తంగా ప్రజలు ఆరోపిస్తు న్నారు మట్టి తవ్వకాలకు సంబంధించి అధికారిక అనుమతులు ఉన్నట్లయితే వాటిని స్పష్టంగా వెల్లడించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్న ట్లయితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వరుసగా ఆరోపణలు,వార్తా కథనాలు వెలువడుతున్నా మైనింగ్ అధికారులు స్పందించకపోవడం వల్ల ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

అధికారుల మౌనం దేనికి సంకేతం..?

మండలంలో మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరి శీలిస్తున్నారా..? తవ్వకాలకు సంబంధించిన అనుమతులు,ఇతర నిబంధనలు పాటిస్తున్నా



రా..? అనేది తనిఖీ చేస్తున్నారా..? అక్రమంగా తవ్వకాలు జరిగినట్లు తేలితే ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదు చేశారు..?ఎంతమేర జరిమా నాలు విధించారు..? అనే వివరాలను మైనింగ్ శాఖ వెల్లడించాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వ వనరులు, చెరువులు,ప్రభుత్వ భూములు దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధి కారులపై ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.ఆరో పణలు వచ్చిన ప్రతిసారీ మౌనం వహించడం కాకుండా తనిఖీలు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కోరుతున్నారు.మట్టి తవ్వకాలకు నిజంగానే అధికారిక అనుమతులు ఉన్నాయా..? ఉంటే వాటి వివరాలేమిటి..? అను మతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లయి తే ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదు..? అన్నప్రశ్నలకు మైనింగ్ శాఖ సమాధానం చెప్పా లని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్ర మమైతే చర్యలు..అనుమతులైతే ఆధారాలు—ఇకనైనా మైనింగ్ శాఖ స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యమ స్ఫూర్తికి వేడుకల సందడి..!

- **ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు**
- **శాయంపేటలో పెద్ద ఎత్తున పాల్గొన్న ఉద్యమకారులు.. శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

శాయంపేట,సెప్టెంబరు 18, డిడి9వార్త

హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఇమ్మడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మానికి రాష్ట్ర కార్యదర్శి గజ్జి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు గణేష్,జి ల్లా ఉపాధ్యక్షులు పల్లెబోయిన సారయ్య,జి ల్లా అధికార ప్రతినిధి రాయరాకుల మొగిలి పాల్గొని డాక్టర్ చీమ శ్రీనివాస్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్య మంలో ఉద్యమకారుల పాత్రను గుర్తుచేసు కుంటూ,వారి సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యం...

ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,వారి హక్కు లు,సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ఉద్యమ కారులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు చల్ల రాజిరెడ్డి,మేక ల శ్రీనివాస్,ఎండీ రఫీ,దూదిపాల రాజిరెడ్డి,అడపా ప్రభాకర్,గ్రామ శాఖ అధ్యక్షులు రంగు మహేందర్,వనం దేవ రాజ్,జూపాక సారయ్య, మైలారం గ్రామ అధ్యక్షులు దూదిపాల జోగిరెడ్డి,బొంతల నాగరాజు,మారపల్లి సదానందం,రేణి గుంట్ల సుమన్, గూడెం సంతోష్తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు పా ల్గొన్నారు.





పెద్దబీరవల్లి మత్స్య సహకార సంఘం గొడుగు క్రిష్ణ ప్యానెల్ కైవసం

- **9 డైరెక్టర్ స్థానాల్లో పూర్తి ఆధిపత్యం ...**
- **నూతన అధ్యక్షుడిగా పిట్టల నాగేశ్వరరావు**
- **కార్యదర్శిగా రెడ్డిబోయిన వీరబాబు..**
- **ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపు**

బోనకల్,సెప్టెంబర్ 18, (డీడీ9 వార్త):

మండల పరిధిలోని పెద్దబీరవల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ల్లో గొడుగు క్రిష్ణ ప్యానెల్ విజయధ్వంకా మోగించింది. మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లకు గాను ఒక ఎస్సీ డైరెక్టర్ స్థానం ముందుగానే ఏకగ్రీవం కాగా,గురువారం జరిగిన ఎన్నికల్లో మిగిలిన ఎనిమిది డైరెక్టర్ స్థానాలను సైతం గొడుగు క్రిష్ణ ప్యానెల్ అభ్యర్థులు కైవసం చేసుకున్నా రు.దీంతో సంఘంపై పూర్తి ఆధిపత్యాన్ని సాధించారు.

ఎన్నికల్లో మొత్తం 66 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకో గా, రెండు ఓట్లు చెల్లనివిగా, 64చెల్లుబా టు ఓట్లుగా అధికారులు గుర్తించారు. అనంతరం చేపట్టిన ఓట్ల లెక్కింపు ఉత్కంఠభరితంగా సాగింది. గొడుగు క్రిష్ణ ప్యానెల్ పిట్టల నరేష్ ప్యానెల్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొనగా.. తుది ఫలి తాల్లో గొడుగు క్రిష్ణ ప్యానెల్ పూర్తి మెజార్టీ సాధించి విజయాన్ని సొంతం చేసుకుంది. ఎన్నికల అనంతరం నూతన పాలకవర్గా న్ని ఎన్నుకున్నారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పిట్టల నా గేశ్వరరావు (డ్రైవర్),తండ్రి అనంతులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బూసి వెంకటేశ్వర్లు,కార్యదర్శిగా రెడ్డిబోయిన వీరబాబు ఎన్నికయ్యారు.

డైరెక్టర్లుగా గొడుగు క్రిష్ణ,పులగం వెంకట కృష్ణ,కొరివి సుబ్బారావు,చట్టు శ్రీను,పిట్టల జీవరాజు,నాగటి లక్ష్మీనారాయణ ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మత్స్యశాఖ అధ్యక్షుడు నాగేశ్వ రరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మత్స్యకార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తాన న్నారు,భవిష్యత్తులో సంఘాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలి పారు,నూతన పాలకవర్గానికి పలువురు మత్స్యకారులు,సంఘ సభ్యులు అభినంద నలు తెలిపారు.

మేడారం గ్రామ కమిటీ మరియు యూత్ కాంగ్రెస్ కమిటీ

- **మేడారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గడిగ అనిల్ కుమార్**
- **మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని తరుణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు**


తాడ్వాయి డిడి9 వార్త

రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి సూచనల మేరకు మేడారం సర్పంచ్ పీరీల భారతివెం కన్న ఆధ్వర్యంలో

మేడారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో

మేడారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా గడిగ అనిల్ కుమార్ ఉపాధ్యక్షులు గండికోట సు రేందర్,కార్యదర్శిగా సిద్దబోయిన రవీందర్ మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బత్తిని తరుణ్ ,ఉపాధ్యక్షులుగా సిద్దబోయిన వెంకన్న కార్యదర్శిగా గండికోట సాగర్ ,సహాయ కార్యదర్శి సిద్దబోయిన తరుణ్ నియమితులయ్యారు

ఈకార్యక్రమంలో మేడారం సర్పంచ్ పీరీల భారతివెంకన్న ,ఉప సర్పంచ్ ఆలకుంట వనితక్రిష్ణ,జిల్లా ప్రధాన కార్యద ర్శి జాలపు అనంతరెడ్డి,సహకార సంఘం అధ్యక్షులు పులి సంపత్ గౌడ్,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు అట్టం సమ్మయ్య,మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్,వార్డు మెంబర్ సిద్దబోయిన జనార్ధన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్దబోయిన బోజారావు,సిద్ద బోయిన రాణా రమేష్,జంగా వెంకటేశ్ రెడ్డి,జంగా సంతోష్ రెడ్డి,జాలపు సురేష్ రె డ్డి,ఎలగందుల బాబు రెడ్డి,మల్లెల కార్తీక్,అ ట్టం రమేష్,గండికోట దేవేందర్,గండికోట నారాయణ,గండికోట సురేందర్,వల్లపు మహేందర్,గండికోట సాగర్,గండికోట ప్రభాస్,బర్ల సంపత్,వల్లపు సమ్మయ్య ,దారెడ్డి తిరుపతి రెడ్డి,గండికోట సత్యం,గ జ్జెల నరేందర్,మేడారం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గజ్జెల రాకేష్ తదితరులు పాల్గొన్నారు





ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగలేదు

- **పోడు భూముల సమస్యను పరిష్కరించాలి: పోటు రంగారావు**

నిజామాబాద్, సెప్టెంబర్ 18 (డీడీ 9 వార్త)

ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే పాలక, ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీలో పరస్పరం విమర్శలు చేసుకుంటూ ఐదు రోజుల సమావేశాలను గడిపాయని సీపీఐ ,ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆరోపించారు. శుక్రవారం సిరికొండ మండలం గడ్కోల్‌లో అ పార్టీ యొక్క నిజామాబాద్, కామారెడ్డి సంయుక్త జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరగలేదని విమర్శించారు. రైతులకు ఎరువుల కొరత, రుణమాఫీ, రైతు బీమా, పంటల కొనుగోలు వంటి సమస్యలు కొనసాగుతున్నాయని, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు, బీడీ కార్మికుల పెన్షన్ అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతూ,పోడు భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని, పోడు సాగుదారుల సమస్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజల చెంతకే ఉచిత వైద్యం.. స్టార్ హెల్త్ సేవలకు విశేష ఆదరణ

నిజామాబాద్, సెప్టెంబర్ 18 (డీడీ9 వార్త):

స్టార్ హెల్త్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్‌లో నిర్వహిస్తున్న ఆరోగ్య సేవా కేంద్రానికి విశేష స్పందన లభిస్తోంది. కేంద్రం ప్రారంభమైన ప్పటి నుంచి 3,800 మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందారు. డాక్టర్ కన్సల్టేషన్లు, ఆరోగ్య పరీక్షలు, ఔషధాలు, కౌన్సిలింగ్, టీకాల సేవలను ఉచితంగా అందిస్తున్నారు.

ఇప్పటివరకు 1,900 మందికి పైగా మధుమేహం, 2,700 మందికి పైగా హైపర్‌టెన్షన్ స్క్రీనింగ్ నిర్వహించారు. 2,600కు పైగా ల్యాబ్ పరీక్షలు, 3,300కు పైగా ఫార్మసీ సేవలు అందించారు. 150 మందికి పైగా అర్హులకు న్యూమోకాకల్ టీకాలు అందించారు. కేంద్రాన్ని ప్రధానంగా 40 నుంచి 80 ఏళ్ల వయస్సు వారు సందర్శిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్టార్ హెల్త్‌సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా పిరమల్ స్వాస్థ్య సహకారంతో కేంద్రం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో బిజినెస్ హెడ్ శ్రీనివాస్ కేబీబీ, తెలంగాణ రీజినల్ హెడ్ సురేష్, డా. సాయి చరణ్, పీఆర్ఓ తేజస్వి బండారి తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గూడాల ప్రజలకు చట్టాలపై అవగాహన ఉండాలి

- **బోథ్ జడ్జి కే. సందీప్**

ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9 వార్త న్యూస్)

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని నేరేడిపల్లి, కొత్తపల్లి గ్రామాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ (బోథ్) ఆధ్వర్యంలో గ్రామస్తులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కే. సందీప్ మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడించారు చట్టాలపై అవగాహన మారుమూల పల్లెలు, గూడెలలో నివాస ముండే ప్రతి ఒక్కరూ దేశ చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలి వాహన నిబంధనలు ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనానికి సంబంధించిన పత్రాలు (ఆర్సీ), ఇన్సూరెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ ఎల్లప్పుడూ కలిగి ఉండాలి. సామరస్య పరిష్కారం గ్రామాల్లో ఏవైనా చిన్న చిన్న తగాదాలు లేదా వివాదాలు ఉంటే వాటిని కోర్టుల చుట్టూ తిరగకుండా సామరస్యంగా, స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలి.

కార్యక్రమంలో పాల్గొన్నవారు:

ఈ అవగాహన సదస్సులో ఏజీపీ పంద్రం శంకర్, బార్ సెక్రటరీ ఠాకూర్ రూపేందర్ సింగ్, న్యాయవాదులు సందేశ్, మాడవి మనోహర్, కనక అమృత్ రావ్, లీగల్ సిబ్బంది స్రవంతి,స్థానిక మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









గణపతి నిమజ్జన కార్యక్రమాలను సరైన సమయంలో పూర్తి చేయాలి

- **ఇచ్చోడ పట్టణ కేంద్రంలోని పలు ప్రధాన గణపతి మండపాలను దర్శించిన జిల్లా ఎస్పీ.**
- **నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.**
- **నిమజ్జన ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు.**
- **రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు, పాటలు ఏర్పాటు చేయవద్దు.**
- **ఇచ్చోడ మండల కేంద్రంలోని సోనార్ గల్లీ, ఎస్సీ కాలనీ, రెడ్డి కాలనీ లలోని గణపతి మండపాల ను దర్శించిన జిల్లా ఎస్పీ.**
- **6 మండపాల సందర్శన.**
- **యువతతో నేరుగా మాట్లాడి సూచనలు.**
- **జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్)

గణపతి నవరాత్రి ఉత్సవాలను ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో జరగడానికి యువతతో నేరుగా మాట్లాడుతూ పోలీసు ప్రజల సత్సమండాలను మెరుగుపరచడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని పలు ప్రధాన గణపతి మండపాలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దర్శించి పూజా కార్యక్రమాల నిర్వహించి గణనాథుని సేవలో పాల్గొన్నారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని సోనార్ గల్లీ, ఎస్సీ కాలనీ, రెడ్డి కాలనీ ప్రాంతాలలోని పలు ప్రధాన గణపతి మండపాలను దర్శించి గణపతి మండప కమిటీ సభ్యులతో నేరుగా మాట్లాడి నిమజ్జనాన్ని సరైన సమయంలో పూర్తి చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు మండల కేంద్రంలోని 6 మండపాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మండపాల వద్ద జిల్లా ఎస్పీ గారిని ఘనంగా సత్కరించిన గణపతి మండప కమిటీ సభ్యులు. నిమర్జనం ఉత్సవాలలో ఎలాంటి డీజేలకు మరియు లేజర్ లైట్ లకు, పేపర్ చెల్లె యంత్రాలకు అనుమతి లేదని తెలిపారు. డీజే పాటలలో ఎలాంటి రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు, పాటలను ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100/112 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. గణపతి నిమర్జనాన్ని సరైన సమయంలో పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడా ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ వి ప్రవీణ్ కుమార్, ఎస్సై బి లీలా కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అదనపు ఆదాయం

- **90 శాతం వరకు మొక్కలపై రాయితీ.. నాలుగేళ్లపాటు నిర్వహణకు ఆర్థిక సహాయం**

డిడి 9 వార్త గుడిహత్నూర్:

ఆయిల్ పామ్ సాగుతో రైతులు దీర్ఘకాలికంగా మంచి ఆదాయాన్ని పొందవచ్చని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జి. సందీప్ కుమార్ అన్నారు. శుక్రవారం గుడిహత్నూర్ మండలంలోని ఆయిల్ పామ్, కూరగాయల తోటలను ఆయన సందర్శించి పంటల సాగు విధానం, దిగుబడులు, రైతులకు అందుతున్న ప్రభుత్వ రాయితీలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలను అందిస్తోందని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలకు 90 శాతం వరకు రాయితీ, మొక్కలు నాటిన రైతులకు నాలుగేళ్లపాటు ఏటా రూ.4,200 చొప్పున నిర్వహణ రాయితీ అందిస్తున్నట్లు వివరించారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌కు కూడా ప్రభుత్వం రాయితీ కల్పిస్తోందన్నారు. ఆయిల్ పామ్ తోటల ఏర్పాటులో భాగంగా గుంతలు తీయడం, మొక్కల సంరక్షణకు అవసరమైన పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టుకునే అవకాశం ఉందని తెలిపారు. మొదటి నాలుగేళ్లలో ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కూరగాయలు, పప్పు దినుసులు, సోయాబీన్, శనగ తదితర పంటలను సాగు చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఉద్యాన శాఖను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని జి. సందీప్ కుమార్ సూచించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా అదనపు ఆదాయంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె. క్రాంతి కుమార్, ఉద్యాన శాఖ విస్తరణ అధికారి ఆడెపు శేఖర్, రైతులు కేశవ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.




జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **ఆర్‌డీవో అధ్యక్షతన అధికారుల సమీక్ష**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

బోధన్ జిల్లా ఆసుపత్రిలో మౌలిక వసతులు మెరుగుపరిచి పేద రోగులకు ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆర్‌డీవో విజయ కుమారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణంలో పక్షం రోజుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలోని మౌలిక వసతులు, పారిశుధ్య యాజమాన్యం, వైద్యాధికారుల పనితీరు, మందుల కొరత లేకుండా చూడటం తదితర అంశాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ... ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బంది, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో బోధన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విద్య, ఆసుపత్రుల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్, బోధన్ తహసీల్దార్ పి.విఠల్ తో పాటు మున్సిపల్ అధికారులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



రైతు వ్యతిరేక విధానాలపై పోరాడుతాం

- **రైతు వ్యతిరేక విధానాలపై పోరాడుతాం**
- **ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆ సంఘం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య హెచ్చరించారు. కేంద్రంలోని మోడీ పాలనలో రైతులు, వ్యవసాయ కూలీల నిజ ఆదాయాలు దారుణంగా తగ్గిపోతున్నాయని విమర్శించారు. శుక్రవారం బోధన్ మండలం పెద్ద మావంది గ్రామంలో ఏఐకేఎంఎస్ డివిజన్ మహాసభ నిర్వహించారు. ముందుగా ఎర్రజెండాను మండల అధ్యక్షుడు ఎల్.చిన్న పర్వయ్య ఆవిష్కరించగా, మండల కార్యదర్శి జి.నడిపి భూమయ్య అమరవీరుల సంతాప తీర్మాణాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం భూమయ్య మాట్లాడుతూ... రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఆ హామీని ఎండమావిగా మార్చిందని ధ్వజమెత్తారు. విద్యుత్ ప్రైవేటీకరణ, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విత్తన బిల్లుతో కార్పొరేట్ సంస్థలకు లబ్ధి చేకూరుస్తున్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీన పరుస్తూ పేదలకు శ్రమదోపిడీ మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అప్పుల సాకుతో తప్పించుకుంటోందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు పిరోళ్ల పోశెట్టి, సూర్య విఠల్, ఎస్‌కే రషీద్, గుండన్న, మొయిన్, పులి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

- **రోగులకు, సహాయకులకు అన్నప్రసాద వితరణ**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో జీఎన్ఎమ్, నర్సింగ్ విద్యార్థుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుతున్నారు. వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి విద్యార్థులు, వైద్యాధికారులు, సిబ్బంది ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో భాగంగా ఆసుపత్రికి వచ్చే పేద రోగులు, వారి సహాయకులు, పారిశుధ్య కార్మికులు కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీఎన్ఎమ్ విద్యార్థులు మాట్లాడుతూ... ప్రతి ఏటా ఆసుపత్రి ప్రాంగణంలో లంబోదరుని ఉత్సవాలను ఎంతో వైభవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులందరూ స్వామివారి ఆశీస్సులతో త్వరగా కోలుకుని పరిపూర్ణ ఆరోగ్యంతో ఇళ్లకు వెళ్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులే స్వయంగా ముందుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంపై రోగుల బంధువులు, ఆసుపత్రి వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సీనియర్ నర్సింగ్ సిబ్బంది, జీఎన్ఎమ్ విద్యార్థినులు, ఆసుపత్రి ఉద్యోగులు పాల్గొన్నారు.

మూడేళ్లయినా నిధులు శూన్యం: ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

- **మూడేళ్లయినా నిధులు శూన్యం: ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ**
- **నిజామాబాద్ అర్బన్ సమస్యలపై అసెంబ్లీలో నిలదీత**

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక సమస్యలను ప్రస్తావించి మాట్లాడారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై ఇదివరకే అనేకసార్లు ప్రభుత్వానికి, సంబంధిత మంత్రులకు లేఖలు రాసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు విషయంలో ముఖ్యమంత్రితో పాటు విద్యాశాఖ మంత్రికి మూడుసార్లు లేఖలు అందజేసినా ప్రభుత్వం నుంచి ఇప్పటికీ ఎలాంటి స్పష్టత రాలేదని మండిపడ్డారు. నిజామాబాద్ నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళాభారతి నిర్మాణం, మాధవనగర్ ఆర్ఓబీ (బ్రిడ్జి) పనులకు సంబంధించి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులను మధ్యలోనే నిలిపివేశారని తెలిపారు. నగరంలోని ప్రధాన బస్ స్టాండ్ పరిస్థితి దారుణంగా తయారైందని, కనీసం ఒక మండల కేంద్ర బస్ స్టాండ్ కంటే ఘోరంగా మారిందని ఎద్దేవా చేశారు. బస్ స్టాండ్ ఆధునీకరణపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి పురోగతి లేదన్నారు. అదేవిధంగా నిజామాబాద్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై గతంలో పలుమార్లు సమీక్షలు నిర్వహించినా క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదని సభ దృష్టికి తెచ్చారు. ఆసుపత్రి మార్చురీలో ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో మృతదేహాలు కుళ్ళిపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని, జనరల్ వార్డుల్లోనూ రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 800 మంది విద్యార్థుల ప్రయోజనం కోసం నిజామాబాద్‌లో ఒక బాలికల ప్రభుత్వ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని సూర్యనారాయణ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.



నిజామాబాద్‌లో ఒక బాలికల ప్రభుత్వ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన ప్పటికీ, ప్రభుత్వం ఇప్పటి వరకు కనీసం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని సూర్యనారాయణ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

మా నియోజకవర్గానికీ నిధులు ఇవ్వండి: ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

- **మా నియోజకవర్గానికీ నిధులు ఇవ్వండి: ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**
- **శాసనసభ జీరో అవర్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే ఆవేదన**

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :



తెలంగాణ సాధన కోసం నిధులు, నియామకాలు, నీళ్లు అనే మూడు ప్రధాన అంశాలపై పోరాటం చేశామని, అయితే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా ఈ మూడింటికీ దూరంగా ఉంటూ తీవ్ర వివక్షకు గురవుతోందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఆయన నియోజకవర్గంలోని పలు తీవ్రమైన సమస్యలను లేవనెత్తి మాట్లాడారు. రెండు రోజుల క్రితం తాను రాజీనామా చేస్తానని అన్న మాటపై స్పందిస్తూ... గత మూడు నెలలుగా నియోజకవర్గ పరిస్థితులపై తీవ్రంగా ఆలోచించిన తర్వాతే ఆ వ్యాఖ్యలు చేశానని, నేడు రాజకీయాలు నవ్వులాటగా తయారయ్యాయని అన్నారు. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిజామాబాద్ జిల్లా ప్రజలు పదిల సంఖ్యలో గ్రామాలు ఖాళీ చేసి త్యాగాలు చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆలూరు మండలం గుత్ప గ్రామం శివారులోని రాజన్న చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని ఒక టీఎంసీకి పెంచితే పరిధిలోని 20 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. మాదాపూర్ చెరువులోకి నీరు రాకపోవడంతో దాదాపు 10 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని సభ దృష్టికి తెచ్చారు. గుత్ప ఎత్తిపోతల పథకానికి సంబంధించి కేవలం ₹7 కోట్ల బిల్లులు నిలిచిపోవడంతో గ్రామీణ ప్రాంతాలు, తండాల్లోని గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే నియోజకవర్గంలోని 14 చిన్న లిఫ్ట్ మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని, వాటికి ₹8 కోట్లు మంజూరు చేస్తే వెంటనే వినియోగంలోకి వస్తాయని వివరించారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల నిధులు తరలిపోతున్నాయని, అయితే కేవలం మూడు జిల్లాలకే ప్రాధాన్యం ఇస్తూ మిగిలిన జిల్లాలపై వివక్ష చూపుతున్నారని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఆర్మూర్ నియోజకవర్గంపై ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ పరిధిలోని నందిపేటలో ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు ఈ ప్రాంతంలో పామ్ ఆయిల్ పరిశ్రమలను నెలకొల్పాలని ఎమ్మెల్యే కోరారు.

రైతులకు ఏ దశలోనూ ఇబ్బందులు రాకూడదు

- **అదనపు కలెక్టర్ భుజంగరావు ఆదేశం**
- **ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ**

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ అత్యంత సజావుగా సాగేలా అధికారులు, కేంద్రాల నిర్వాహకులు పక్కా ప్రణాళికతో పనిచేయాలని అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సహకార సంఘాల అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను నిర్వహించే సిబ్బందికి సన్నాహక సమావేశం, ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు పంట విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ తాగునీరు, నీడ, తగినన్ని తేమ కొలిచే యంత్రాలు తదితర మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. తూకం, తరుగు విషయాల్లో రైతులకు నష్టం వాటిల్లకుండా పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. సేకరణ లక్ష్యానికి అనుగుణంగా గన్నీ సంచులను అందుబాటులో ఉంచుతామని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులు, గోదాములకు తరలించేలా రవాణా ఏర్పాట్లు చేసుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి అధికారుల సమన్వయంతో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, ఏఎస్ఓ అరవింద్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారిణి గంగుబాయి, తూనికలు కొలతల శాఖ అధికారి షుజాత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



వెదురు వస్తువులను ప్రోత్సహించాలి: అదనపు కలెక్టర్

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

పర్యావరణ పరిరక్షణకు, మేదర వృత్తిదారుల ఉపాధికి వెదురు ఉత్పత్తుల వాడకం ఎంతో అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు తెలిపారు. నిజామాబాద్ నగరంలోని హనుమాన్ జంక్షన్ సమీపంలో ఉన్న మహానీయుల పార్క్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు వెదురు ఉత్పత్తులే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ప్రజలు వెదురు వస్తువులను విస్తృతంగా కొనుగోలు చేయడం ద్వారా కుటీర పరిశ్రమలకు, మేదర వృత్తిదారులకు ఆర్థిక పరిపుష్టి లభిస్తుందన్నారు. మేదరుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన వారు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి సాయికుమార్, మేదర సంఘం ప్రతినిధులు దేవేందర్, పోషాద్రి, ఆంజనేయులు పాల్గొన్నారు.





ప్రమాదవశాత్తు తుపాకి పేలి ఆర్ఐ మృతి

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :



ఆయుధాన్ని శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు తుపాకి పేలి రిజర్వ్ ఇన్స్పెక్టర్ హెచ్. సతీష్ (41) దుర్మరణం చెందారు. నిజామాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో శుక్రవారం ఉదయం ఈ విచారకర సంఘటన చోటుచేసుకుంది. నైట్ సెక్యూరిటీ ఆఫీసర్ గా విధి నిర్వహణ ముగించుకుని వచ్చిన సతీష్, తన వద్ద ఉన్న ఆయుధాన్ని శుభ్రం చేస్తుండగా మిస్‌ఫైర్ అయి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం పూర్తి చేసిన తర్వాత మృతదేహానికి పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ శుభం ప్రకాష్, ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, క్రిష్ణస్వామి, శ్రీశైలం, నరేందర్, రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్ రెడ్డి, మల్లేశం, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీను సహా ఇతర అధికారులు, సిబ్బంది అశ్రునయనాల మధ్య నివాళులర్పించారు. నివాళుల అనంతరం ఆర్ఐ సతీష్ భౌతికకాయాన్ని ప్రత్యేక అంబులెన్స్‌లో ఆయన స్వస్థలమైన ఖమ్మం జిల్లా ఇల్లెందు మండలానికి తరలించారు.



జాతీయ శాస్త్రీయ నృత్య పోటీలో 'కామాఖ్య' ప్రతిభ

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :



హైదరాబాద్‌లోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికగా నిర్వహించిన 'ద్యుతి 2026' నేషనల్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఫెస్టివల్‌లో ఇందూరుకు చెందిన చిన్నారి కామాఖ్య (విభా శ్రీ తేలి) విశేష ప్రతిభ కనబరిచింది. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన 'ఆంగికం' జాతీయ కూచిపూడి నృత్య పోటీల్లో ఆమె అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. తన అభినయం, హావభావాలు, లయబద్ధమైన భంగిమలతో న్యాయ నిర్ణేతలతో పాటు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. అతి చిన్న వయసులోనే కూచిపూడిలో శిక్షణ పొందుతూ జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇస్తూ ప్రతిభ చాటుతోంది. చిన్నారి ప్రదర్శనకు మెచ్చిన ప్రముఖ నాట్యాచార్యులు వేదాంత రాధే శ్యామ్ చేతుల మీదుగా నగదు బహుమతి, జ్ఞాపికను అందుకుంది. జాతీయ వేదికపై ప్రతిభ చాటి జిల్లాకు ఖ్యాతి తెచ్చిన కామాఖ్యను పలువురు అభినందించారు.

టీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

నిజామాబాద్, సెప్టెంబర్ 18 (డీడీ9 వార్త)

తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇటీవల ప్రకటించిన నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులకు శుక్రవారం నిజామాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా ఏలేటి నవీన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొంత ప్రవీణ్, నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జ్‌గా కందేటి మౌనిక రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా అలీం, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నరేష్ నాయక్, నిజామాబాద్ టౌన్ ఇన్‌చార్జ్‌గా యెండల ప్రసాద్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడిగా అబ్దుల్ రజక్, అర్బన్ మైనార్టీ ఇన్‌చార్జ్‌గా షాన్వాజ్, బంజారా జిల్లా అధ్యక్షుడిగా ప్రేమ్ నాయక్ నియమితులయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏలేటి నవీన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీని నిజామాబాద్ జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు నూతన కార్యవర్గంతో కలిసి కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అవంతి కుమార్, సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు, శ్రీనివాస్ గౌడ్, సంతోష్, యువ నాయకులు దినేష్, సాయి నిఖిల్, మహేష్, నికిత్, ఆశిష్, రేఖ, శోభ తదితరులు పాల్గొన్నారు.



రైతాంగ సమస్యలు పరిష్కరించాలి: ఐక్య రైతు సంఘం డిమాండ్

- **-బోధన్ ఆర్డీవోకు వినతి**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు కోరారు. శుక్రవారం బోధన్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పరిపాలనాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పార్వతి రాజేశ్వర్ మాట్లాడుతూ... బోధన్ డివిజన్ పరిధిలో ఈ నెల చివరి నాటికి వరి కోతలు ప్రారంభమవుతాయని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందస్తుగానే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు ₹3,500 మద్దతు ధర ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన ఏడు రకాలే కాకుండా రైతులు పండించిన అన్ని రకాల సన్న ధాన్యానికి క్వింటాలుకు ₹500 బోనస్ వర్తింపజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిలిచిపోయిన రైతు బీమా నిధులను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మంజీరా, గోదావరి పరివాహక ప్రాంతాల్లో రైతులు విస్తారంగా సోయాబీన్, మినుములు, పెసలు పండిస్తున్నారని, సోయాబీన్‌కు క్వింటాలుకు ₹10 వేలు, మినుములు, పెసర్లకు ₹12 వేలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆసియా ఖండంలోనే రెండో పెద్ద ఫ్యాక్టరీగా పేరుగాంచిన నిజాం బోధన్ షుగర్ ఫ్యాక్టరీతో పాటు సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీలు గత కొంతకాలంగా మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో 51 శాతం, ప్రైవేటు వ్యక్తుల వద్ద 49 శాతం వాటా ఉన్నప్పటికీ సప్టాల పేరుతో లేఅవుట్ చేశారన్నారు. ఎన్నికల హామీ మేరకు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే బడ్జెట్ కేటాయించి ఈ ఫ్యాక్టరీలకు పూర్వ వైభవం తీసుకురావాలని, తద్వారా వేలాది మంది రైతులకు, కూలీలకు ఉపాధి దొరుకుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు కాశరవి, శ్రీపతి మల్లేష్, సిద్ధ పోశెట్టి, ఎల్. గంగాధర్, పి. గోపాల్, మన్యం పోశెట్టి, మైసయ్య, మక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



బోధన్ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు

- **డీసీహెచ్ఓ శ్రీనివాస్ రావు**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

బోధన్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచి, మెరుగైన వైద్యం అందిస్తామని జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన బోధన్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాత భవనాల మరమ్మతులు, కొత్త వైద్యుల నియామకం, భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న ఐదుగురు పర్మినెంట్ డాక్టర్లకు తోడుగా అనస్థీషియా, పిల్లల వైద్య నిపుణులు విధుల్లో చేరారని, త్వరలోనే చర్మ, కంటి, ఈఎన్‌టీ, మానసిక వైద్యులు అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు. నెలకు ప్రసవాల సంఖ్యను 200కి పెంచడమే లక్ష్యమని, మరో ముగ్గురు గైనకాలజిస్టులను డెప్యుటేషన్‌పై తెస్తున్నామని చెప్పారు. భద్రత కోసం 14 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఆసుపత్రిలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నిరక్షరాస్యత నిర్మూలనకు పునరంకితం కావాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు**

నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

నిజామాబాద్ జిల్లాకు కేటాయించిన 31,702 ఉల్లాస్ అక్షరాస్యత లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ హాల్‌లో సెర్ప్ శాఖ నిర్వహించిన "డిస్ట్రిక్ట్ మహిళా శక్తి ఉత్సవ్" సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబరు 27న నిర్వహించే ఎన్ఐఓఎస్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అభ్యాసకులను ప్రోత్సహించి పరీక్షకు హాజరయ్యేలా క్షేత్రస్థాయిలో యంత్రాంగం నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ అధికారులు, వయోజన విద్యాశాఖ డిడి పురుషోత్తం, ఐకెపి ప్రతినిధులు పాల్గొన్నారు.




ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- **తహసీల్దార్ విఠల్**

బోధన్, నిజామాబాద్ జిల్లా , సెప్టెంబర్ 18(డీడీ9 వార్త) :

బోధన్ పట్టణం 1వ వార్డు పరిధిలోని ఆచన్‌పల్లిలో జరుగుతున్న ఎస్ఐఆర్ విచారణ కార్యక్రమాన్ని తహసీల్దార్ విఠల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.విచారణ జరుగుతున్న తీరుపై స్థానిక వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తితో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం, అర్హుల గుర్తింపు విషయంలో విచారణ పక్కాగా సాగాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ విచారణలో స్థానిక ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేస్తూ, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.





డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

బోధన్, నిజామాబాద్ జిల్లా, సెప్టెంబర్ 18(డీడీ9 వార్త):

రుద్రూర్ గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ గ్రామ జామా మసీద్ కమిటీ ప్రతినిధులు శుక్రవారం బోధన్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మండల స్థాయి అధికారులతో కొందరు వ్యక్తులు కుమ్మక్కై ఇళ్లు ఇప్పిస్తామంటూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. గతంలో వచ్చిన దరఖాస్తులను పక్కనబెట్టి, మధ్యవర్తుల సహకారంతో దళారులు ప్రత్యేకంగా దరఖాస్తులు సేకరిస్తూ కుల సంఘాల ప్రతినిధుల నుంచి సొమ్ములు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అనర్హులకు ఇళ్లు కేటాయించకుండా, ఎంపిక ప్రక్రియలో దళారుల ప్రమేయాన్ని వెంటనే అరికట్టి అర్హులైన పేదలకే న్యాయం చేయాలని వారు కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

ఆదిలాబాద్ జిల్లా: బజార్హత్నూర్ మండలం: సెప్టెంబర్ 18: (డిడి 9 వార్త న్యూస్):

ఈరోజు గిర్నూరు గ్రామంలో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో కల్లేపల్లి సునీత గృహం భాగంగా గొల్ల నాగు రమేష్ యాదవ్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ & మండల జనరల్ సెక్రెటరీ రిబ్బెన కటింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లె పూల నారాయణ జైపాల్ పంచాయతీ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ రాజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది



గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

నిజామాబాద్ , సెప్టెంబర్ 18 (డీడీ9 వార్త):

గ్రామపంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి వి. విజేత అధికారులను ఆదేశించారు. శుక్రవారం భీమ్‌గల్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామపంచాయతీల అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ కిరణ్, మండల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

నషాముక్త భారత్ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలి

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 18: (డిడి 9 వార్త న్యూస్):

ఈరోజు బోథ్ వాగ్దేవి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నషాముక్త భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం, కుటుంబం మరియు సమాజంపై పడే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల విద్యార్థులందరితో "నషాముక్త భారత్" ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలను వినియోగించబోమని, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు కే. పోశెట్టి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు రాజేశ్వర్, హరీష్, మల్లిక, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



అతడు ఉండగా చింత ఎందుకు?.. శిఖర్ ధావన్‌తో బంధంపై రోహిత్ శర్మ

- **శిఖర్ ధావన్‌ను 'జిగ్రీ దోస్త్' అని అభివర్ణించిన రోహిత్ శర్మ**
- **అతనుంటే తనపై ఎలాంటి ఒత్తిడి ఉండేది కాదని వెల్లడి**
- **మాది డ్రెస్సింగ్ రూమ్ పంచుకున్న స్నేహం, మీమ్స్ స్నేహం కాదన్న రోహిత్**
- **శిఖర్ ఉండగా ఫికర్ ఎందుకని ఎప్పుడూ అనుకుంటానంటూ వ్యాఖ్య**

డీడీ9 వార్త :

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, తన ఓపెనింగ్ భాగస్వామి శిఖర్ ధావన్‌తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. 'ఫ్యామిలీ ఫుల్ హౌస్ విత్ రోహిత్ శర్మ' అనే కార్యక్రమంలో పాల్గొన్న హిట్ మ్యాన్, ధావన్‌ను తన ప్రాణ స్నేహితుడిగా అభివర్ణించాడు. "నా ప్రాణస్నేహితుడు వస్తున్నాడు కాబట్టే ఈరోజు నేను ఇంత ఉత్సాహంగా కనిపిస్తున్నాను" అని రోహిత్ చమత్కరించాడు.

ఈ సందర్భంగా నిజమైన స్నేహానికి రోహిత్ శర్మ ఒక చక్కని నిర్వచనం ఇచ్చాడు. "కేవలం మీమ్స్, రీల్స్ పంచుకోవడమే స్నేహం కాదు. డ్రెస్సింగ్ రూమ్ అనుభవాలను, గెలుపోటములను, క్లిష్ట పరిస్థితులను, మైదానంలో ఓపెనింగ్ బాధ్యతలను పంచుకోవడమే నిజమైన స్నేహం" అని ఆయన అన్నాడు. జూనియర్ స్థాయి నుంచే తామిద్దరం కలిసి పోటీ క్రికెట్ ఆడటంతో తమ మధ్య ఇంతటి బలమైన బంధం ఏర్పడిందని వివరించాడు.

ధావన్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించే సమయంలో తనపై ఎలాంటి ఒత్తిడి ఉండేది కాదని రోహిత్ తెలిపాడు. "శిఖర్‌తో ఆడుతున్నప్పుడు నాపై ఒత్తిడి తగ్గుతుందని ఎప్పుడూ భావించే వాడిని. ఎందుకంటే అతను ఆ ఒత్తిడిని తనవైపు తీసుకుని, నా వరకు రాకుండా చూసేవాడు. అందుకే నేను ఎప్పుడూ 'శిఖర్ ఉండగా చింత ఎందుకు' అని అనుకుంటాను" అని రోహిత్ పేర్కొన్నాడు. భారత క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన ఓపెనింగ్ జోడీలలో ఒకటిగా నిలిచిన వీరిద్దరి స్నేహం, క్రికెట్ ప్రయాణాన్ని ఈ ఎపిసోడ్ ఆవిష్కరించింది.



వైభవ్ ను కాదని శాంసన్‌కే ఎందుకు ఛాన్స్? అసలు కారణం చెప్పిన కోచ్ గంభీర్

- **ఆఫ్ఘన్ సిరీస్ చివరి మ్యాచ్‌లోనూ బెంచ్‌కే పరిమితమైన వైభవ్**
- **ప్రపంచకప్ గెలిచిన జట్టు కాంబినేషన్‌ను కొనసాగించాలనే శాంసన్‌కు అవకాశం**
- **సూర్యవంశీ ప్రతిభపై సందేహం లేదన్న గంభీర్**
- **ఇంగ్లాండ్ సిరీస్‌లో శాంసన్‌ను పక్కన పెట్టడం చాలా కఠిన నిర్ణయమన్న కోచ్**
- **శాంసన్ ఇప్పటికే జట్టు కోసం ఏం చేయగలడో నిరూపించుకున్నాడని వ్యాఖ్య**

డీడీ9 వార్త :

భారత్ టీ20 జట్టులో చోటు కోసం వైభవ్ సూర్యవంశీ మరికొంత కాలం ఎదురుచూడాల్సిందేనని కోచ్ గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో టీ20 సిరీస్‌లోనూ 15 ఏళ్ల ఈ యువ సంచలనం బెంచ్‌కే పరిమితమయ్యాడు. సూర్యవంశీకి ప్రతిభ లేక కాదని.. ఇప్పటికే భారత్ తరఫున తన సత్తా నిరూపించిన సంజూ శాంసన్‌కే ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉంటుందని గంభీర్ చెప్పాడు.జింబాబ్వే పర్యటనలో సూర్యవంశీ అదరగొట్టాడు. సిరీస్‌లో 151 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. అతడి స్ట్రైక్‌రేట్ ఏకంగా 196.10గా ఉంది. దీంతో ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌లోనూ అతడికి అవకాశం దక్కుతుందని అభిమానులు భావించారు. అయితే శాంసన్ జట్టులోకి తిరిగి రావడంతో సూర్యవంశీ తుది జట్టులో చోటు కోల్పోయాడు.



ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్ ముగిసినా చివరి మ్యాచ్‌లోనూ సూర్యవంశీని ఆడించలేదు. దీనిపై అభిమానుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. దీనికి గంభీర్ వివరణ ఇచ్చాడు. గత కొన్నేళ్లుగా శాంసన్ భారత్ తరఫున ఏం చేయగలడో నిరూపించుకున్నాడని చెప్పాడు. టీ20 ప్రపంచకప్‌లో అతడి ప్రదర్శనను గుర్తు చేశాడు.

ఇంగ్లాండ్ సిరీస్‌లో శాంసన్‌ను పక్కన పెట్టి సూర్యవంశీకి అవకాశం ఇవ్వడం తన కోచింగ్ కెరీర్‌లోనే అత్యంత కఠిన నిర్ణయాల్లో ఒకటని గంభీర్ తెలిపాడు. అయితే ప్రపంచకప్ గెలిచిన జట్టు కాంబినేషన్‌ను తిరిగి కొనసాగించాలనే ఉద్దేశంతోనే శాంసన్‌కు అవకాశం ఇచ్చినట్లు చెప్పాడు.ఆఫ్ఘనిస్థాన్‌తో మూడు టీ20ల్లో శాంసన్ రెండు అర్ధసెంచరీలు చేశాడు. మొత్తం 117 పరుగులు సాధించాడు. దీంతో గంభీర్ నిర్ణయానికి మరింత బలం చేకూరింది.

సూర్యవంశీ ప్రతిభపై ఎలాంటి సందేహం లేదని గంభీర్ స్పష్టం చేశాడు. అయితే కొన్నేళ్లుగా నిలకడగా రాణించిన ఆటగాడు కొత్తగా జట్టులోకి వచ్చిన ఆటగాడి కంటే ముందుండటం సహజమని అన్నాడు. సూర్యవంశీకి అవకాశం వచ్చినప్పుడు మాత్రం ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఇస్తామని హామీ ఇచ్చాడు.

"15 ఏళ్ల ఆటగాడైనా.. 30 ఏళ్ల ఆటగాడైనా అవకాశం కోసం ఎదురుచూడాల్సిందే" అని గంభీర్ వ్యాఖ్యానించాడు. దీంతో జపాన్‌తో టీ20 మ్యాచ్ లేదా ఆసియా క్రీడల్లో సూర్యవంశీకి అవకాశం దక్కుతుందా? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఆల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బి. గోవర్ధన్ కి సన్మానం

ఆదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 18: (డిడి 9 వార్త న్యూస్):

అల్ ఇండియా బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బి. గోవర్ధన్ ని బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేందర్ యాదవ్ మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న బి. గోవర్ధన్ కి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీడీ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం బి. గోవర్ధన్ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో లో బి ఆర్ ఎస్ నాయకులు రమణ గౌడ్,రమణ చిలుకూరీ, చిన్నయ్య కొండ,మహేందర్ పాటిల్,విద్యార్థి నాయకుడు కొత్తూరి ప్రవీణ్,శైలేందర్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు



మారుమూల గూడెలకు చట్టాల గురించి తెలియాలి

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం: సెప్టెంబర్ 18 (డిడి 9 వార్త న్యూస్):

ఈరోజు బోథ్ జడ్జి కే సందీప్ ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని నేరేడిపల్లి కొత్తపల్లి గ్రామాలలో ఈరోజు మండల న్యాయ సేవధికార సంస్థ బోథ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈసందర్భంగా బోథ్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి కే సందీప్ మాట్లాడుతూ మారుమూల పల్లెలకు గూడెలలో నివాసం ఉండే ప్రతి ఒక్కరికి చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని బండి నడిపే వ్యక్తి హెల్మెట్ మోటార్ కాగితాలు ఇన్సూరెన్స్ లైసెన్స్ కలిగి ఉండాలని చిన్న చిన్న తగాదాలు ఉంటే సమరస్యంగా పరిష్కరించాలని గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమంలో ఏజిపి పంద్రం శంకర్ న్యాయవాది బార్ సెక్రటరీ ఠాకూర్ రూపేందర్ సింగ్ సందేశ్ మాడవి మనోహర్ కనక అమృత్ రావ్ లీగల్ సిబ్బంది స్రవంతి మహిళలు పాల్గొన్నారు



నిమజ్జనానికి బయలు దేరిన కైలాష్ టేకిడి గణనాయకుడు .

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 18: (డిడి 9 వార్త న్యూస్):

ఈరోజు బోథ్ మండలంలో ని శిఖర్ కైలాష్ టేకిడి మట్టి గణపతి ఐదు రోజులుగా నియమ నిష్టలతో పూజలందుకొని భక్తుల ఆనందోశ్చాలా మధ్య డబ్బు చప్పులతో మహిళలు మరియు పురుషులు నృత్యాలు చేస్తూ ఘనంగా నిమజ్జనం చేశారు ఎర్ల బండి పైన శ్రీ సంత్ లింబాజీ మహారాజ్ దంపతులు పాల్గొని దగ్గర్లో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు



సాకేర గ్రామంలో పెన్షన్ల సర్వే

అదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 18: (డిడి 9 వార్త న్యూస్):

ఈరోజు సోనాల మండలంలోని జిపి సాకేర గ్రామంలో సోనాల మండల ఎంపీడీవో రత్నాకర్ రావు మరియు అధికారులు లబ్ధిదారుల చేయూత పెన్షన్లు వెరిఫికేషన్ చేసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు



‘కాకా’ రాక పక్కా

‘‘మన టార్గెట్ పండగ రా. అప్పటిదాకా ఎవరికీ సెలవుల్లేవు’’ అంటూ ‘కాకా’ టైటిల్ గ్లింప్స్‌తోనే ఈ చిత్ర విడుదలపై స్పష్టత ఇచ్చేశారు కథానాయకుడు చిరంజీవి. సంక్రాంతి బరిలో సందడి చేస్తున్నట్లు తెలియజేస్తూ.. జనవరి 13న వస్తున్నామని విడుదల తేదీని కూడా చెప్పేశారు. అయితే ఇది వాయిదా పడనున్నట్లు గత కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆ ఊహాగానాలకు తెరదించుతూ చిత్ర బృందం విడుదల తేదీపై మరోసారి స్పష్టత ఇచ్చింది. ఈ సినిమా సంక్రాంతికే వస్తుందని.. విడుదల తేదీలో ఏ మార్పు లేదని తెలియజేసింది. అంతేకాదు తొలి పాటను త్వరలో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇక మరోవైపు ఈ సినిమాలో చిరు సరసన స్నేహ నటించనున్నట్లు సమాచారం అందుతోంది. తండ్రీ కూతుళ్ల అనుబంధాలతో ముడిపడిన ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో చిరు రెండు కోణాల్లో సాగే పాత్రలో అలరించనున్నారు. ఆయన కుమార్తె పాత్రలో అనస్వర రాజన్ నటిస్తోంది. నివేదా పేతురాజ్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నారు.



“థియేటర్లో ప్రేక్షకులకు మంచి మాస్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇచ్చే సినిమా ‘ది ప్యారడైజ్’ అన్నారు కథానాయకుడు నాని. ఆయన.. కయాదు లోహర్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించారు. సుధాకర్ చెరుకూరి నిర్మించారు. మోహన్‌బాబు కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా ఈ నెల 24న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం చెన్నైలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. “మేము ఓ మంచి కథని బలమైన భావోద్వేగాలతో.. అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చాం. నా కెరీర్‌లో నేను చాలా కష్టపడి చేసిన చిత్రమిది. దీనిపై మేము చాలా నమ్మకంగా ఉన్నాం. కచ్చితంగా ఈ సినిమా అందర్నీ అలరిస్తుంది. ఇది థియేటర్లో ఓ క్రేజీ రైడ్‌లా ఉంటుంది. ఇప్పుడు నన్ను అంతా నాని అని పిలుస్తున్నారు. కానీ, ఈసారి మళ్లీ ఇక్కడికి వచ్చినప్పుడు జడల్ అనే పేరుతో పిలుస్తారు. నిజంగా జడలతో షూటింగ్ చేయడం చాలా కష్టం. కానీ, మహిళలు జీవితాంతం ఆ జడలతోనే ఉంటారు. నిజంగా వారికి హ్యాట్సాఫ్. కయాదు ఈ చిత్రంలో సుబ్బు పాత్రలో నటించింది. ఆ పాత్రకు తను వందశాతం న్యాయం చేసింది” అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ ఓదెల, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



మళ్లీ వచ్చినప్పుడు నన్ను జడల్ అనే పిలుస్తారు


బత్తా దేనికి భయపడడు

‘వరల్డ్ ఆఫ్ బత్తా’ పేరుతో ‘బత్తా’ సినిమా ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేసింది చిత్రబృందం. హీరో విజయ్ సేతుపతి, విజోమోల్ జోస్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రమిది. బాలాజీ తరణీతరణ్ దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు అట్లీ సమర్పణలో మురద్ ఖేతాని, ప్రియా అట్లీ, అలోక్ జైన్, అజిత్ అంధారే రూపొందిస్తున్నారు. అక్టోబరు 1న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇటీవలే టీజర్‌ని సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది చిత్రబృందం. ‘అందరూ అతనికి భయపడుతున్నారు కానీ, అతను మాత్రం దేనికి భయపడడు’, ‘మీరు నాకోసం వెతకొద్దు.. నన్ను నేను చూసుకుంటాను’ లాంటి సంభాషణలతో సాగుతున్న ఈ టీజర్‌లో.. మాస్ అవతారంలో భిన్నమైన వ్యక్తిత్వంతో కనిపిస్తూ విజయ్ సినిమాపై ఆసక్తిని రేకెత్తించారు. గ్రామీణ కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమిది.



కోలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇస్తున్న కేతిక శర్మ..

టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో ప్రేక్షకులను పలకరించినప్పటికీ, ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయిన అందాల భామ కేతిక శర్మ. ‘రొమాంటిక్’ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత ‘లక్ష్య’, ‘రంగరంగ వైభవంగా’, ‘బ్రో’ వంటి పలు సినిమాల్లో నటించి గ్లామర్‌తో మెప్పించారు. అయితే బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆమెకు సరైన హిట్ దక్కలేదు. దీంతో టాలీవుడ్‌లో కొద్దిగా విరామం తీసుకున్న ఈ సుందరి, ఇప్పుడు తన అదృష్టాన్ని కోలీవుడ్‌లో పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ‘మీసయ్య మురుక్కు 2’ సినిమాతో ప్రేక్షకులను అలరించబోతున్నారు. టాలెంటెడ్ ఆర్టిస్ట్ ఆది నటిస్తూ స్వయంగా డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో కేతిక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. గతంలో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ సినిమాకు ఇది సీక్వెల్‌గా వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై కోలీవుడ్‌లో మంచి అంచనాలు ఉన్నాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో.. సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతుండగా, కేతిక తాజాగా మీడియాతో ముచ్చటించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.



తమిళంలో తనకు ఇదే మొదటి సినిమా అని చెబుతూ కేతిక తన ఆనందాన్ని పంచుకున్నారు. తనకు తమిళం కొంతవరకు అర్థమైనా, మాట్లాడటం మాత్రం పూర్తిగా రాదని తెలిపారు. అయితే ఆ భాషపై పట్టు సాధించేందుకు తాను ఏకంగా నెల రోజుల పాటు ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం తాను తమిళ తరగతులకు హాజరవుతున్నానని, ఈ లెర్నింగ్ ప్రాసెస్ తనకు అద్భుతమైన అనుభవాన్ని ఇస్తోందని చెప్పారు. తమిళనాడు ప్రజల ఆదరణ గురించి మాట్లాడుతూ ఆమె ఎమోషనల్ అయ్యారు. అక్కడి ప్రజలంటే తనకు చాలా ఇష్టమని, తాను చెన్నైకి వెళ్లిన ప్రతీసారి అక్కడి ప్రేక్షకులు, కోలీవుడ్ నటీనటులు తనకు ఇచ్చిన స్వాగతం మరువలేనిదని తెలిపారు. అక్కడ తనకు కేవలం అపారమైన ప్రేమ, ఆప్యాయత మాత్రమే దొరికాయని, అందుకు తాను ఎంతో కృతజ్ఞురాలినని చెప్పారు. తమిళ పరిశ్రమతో తన మనసు పూర్తిగా మమేకమైపోయిందని, ఇక్కడి వాతావరణం చూస్తుంటే తన సొంత ఇంట్లో ఉన్నట్లే ఉంటుందని కేతిక చెప్పుకొచ్చారు.

బాలీవుడ్ స్టార్ బ్యూటీ రాధికా ఆప్టే, శకున్ బాత్రా ఓ ఇంటర్వ్యూలో భాగంగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. బాలీవుడ్ చిత్రాలలో రొమాన్స్‌ను ప్రదర్శించే తీరుపై రాధికా ఆప్టే తన అభిప్రాయాలను పంచుకుంటూ.. తాను షారుఖ్ ఖాన్ సినిమాలకు వీరాభిమానినని చెబుతూనే.. చిన్నతనంలో తాను ఎంతో ఆస్వాదించిన ఆయన పాత చిత్రాలను ఇప్పుడు తిరిగి చూసినప్పుడు కొన్ని దృశ్యాలు తనను తీవ్రంగా దిగ్భ్రాంతికి గురిచేశాయని తెలిపారు. ఒకప్పుడు తెరపై ఎంతో శృంగారభరితంగా, గొప్ప ప్రేమగా చూపించిన అనేక సీన్లు నిజానికి ఎంత అభ్యంతరకరంగా ఉన్నాయో ఆమె వివరించారు. ముఖ్యంగా ఒక మహిళ వద్దు అని స్పష్టంగా చెప్పినప్పటికీ, ఆమె అభ్యంతరాన్ని పట్టించుకోకుండా బలవంతంగా వెంటపడటాన్ని ప్రేమగా చూపించడాన్ని ఆమె విమర్శించారు. టీనేజ్ వయసులో ఇలాంటి వాటినే గొప్ప కలలుగా కనేవాళ్లమని, కానీ ఇప్పుడు ఆలోచిస్తే అది ఎంత భయానకంగా అనిపిస్తుందోనని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఇదే విషయమై దర్శకుడు శకున్ బాత్రా స్పందిస్తూ.. పాతకాలపు హిందీ సినిమాలలో మానసిక కోరికలను తెరకెక్కించిన విధానం గురించి ప్రస్తావించారు. ఆ కథలన్నీ కేవలం పురుషుల కోణం నుంచే నడిచాయని చెప్పారు. శకున్ అభిప్రాయంతో పూర్తి ఏకీభవించిన రాధికా ఆప్టే.. అప్పట్లో తెరపై మహిళలను చిత్రించిన విధానంలోనే అసలైన లోపం ఉందని అన్నారు. ఒకవైపు మహిళలను కేవలం గ్లామర్ కోణంలో వాడుకుంటూనే.. మరోవైపు వారిని మంచి చెడుల పరిధిలో బంధించడం సరికాదన్నారు. ఒకవైపు వారిపై జోకులు వేస్తూ, మరోవైపు వారిని ‘దేవి’లా కొలుస్తూ పీఠంపై కూర్చోబెట్టడం తనకు అస్సలు నచ్చలేదని రాధిక ఆప్టే స్పష్టం చేశారు.

దేవిలా కొలవడం.. గ్లామర్ పేరుతో వాడుకోవడం..



యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ నుంచి కథానాయకుడిగా..



యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసుకునే స్థాయి నుంచి తనను కథానాయకుడిగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు నటుడు సుహాస్ (Suhas) కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా ఆయన నటించిన ‘మండాడి’ (Mandaadi) చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా అభిమానులనుద్దేశించి సుహాస్ భావోద్వేగంతో కూడిన లేఖను పోస్ట్ చేశారు.

“యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ చేసే రోజుల నుంచి.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, ఆపై హీరోగా ఎదిగే వరకు మీరు నాకు అండగా నిలిచారు. ఈ రోజు నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం మీ ప్రేమ, ప్రోత్సాహం, నాపై మీకున్న నమ్మకమే. మీరిచ్చిన గుర్తింపే నాకు ఎన్నో అవకాశాలకు తలుపులు తెరిచింది. అందులో భాగమే ‘మండాడి’ కూడా. నా పనితనాన్ని బట్టి మీరు నన్ను ఆదరించారు.

కెరీర్ ప్రారంభంలో నాకు అండగా నిలిచి, నన్ను ఈ స్థాయికి చేర్చిన వారిని నేను ఎప్పటికీ మర్చిపోను. మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నా నటనతో మరింత కష్టపడి పనిచేస్తాను. ‘మండాడి’ సినిమాను, అందులో నా పాత్రను ఇంతగా ఆదరిస్తున్న అన్ని రాష్ట్రాల ప్రేక్షకులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు” అని సుహాస్ తన లేఖలో పేర్కొన్నారు.

సుహాస్, సూరి కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం ‘మండాడి’. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు మతిమారన్ పుగళేంది (mandadi director) దీనిని తీర్చిదిద్దారు. తమిళ, తెలుగు భాషల్లో విడుదలైన ఈ మూవీ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌ను సొంతం

అందాల భామ శోభిత ధూళిపాళ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. వివాహం తర్వాత ‘చీకటి’లో అనే క్రైమ్ థ్రిల్లర్‌తో ప్రశంసలు అందుకున్న ఆమె ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ పా. రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం ‘వెట్టువం’లో శోభిత హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో ఆర్య, శోభిత ధూళిపాళతో పాటు దినేష్ ప్రధాన పాత్రలలో కనిపించనున్నారు. ఈ సినిమాకు జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు చాలా ఘనంగా జరిగాయి. షూటింగ్‌ను కూడా ప్రారంభించిన మేకర్స్, ఒక స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇక ఈ ఈవెంట్‌లో పాల్గొన్న శోభిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పా. రంజిత్ సినిమాల్లోని స్త్రీలు ఎప్పుడూ ఇతరుల రక్షణ కోసం ఎదురుచూడరని, తమ సొంత హృదయం చెప్పిన మార్గంలో స్వతంత్రంగా నడుస్తారని ప్రశంసించారు. ‘వెట్టువం’లో తాను పోషిస్తున్న పాత్ర గురించి చెబుతూ.. ఈ సినిమాలో తన పాత్ర ఎన్నో పోరాటాలతో సాగుతుందని, పూర్తిగా తన సొంత నిర్ణయాల ద్వారానే ముందుకు వెళ్తుందని తెలిపారు. తాను ఎంచుకునే పాత్రలకు భావోద్వేగాల పరంగా పూర్తిగా కనెక్ట్ అవుతానని, ‘వెట్టువం’లో నటించేటప్పుడు తన సర్వస్వాన్ని ధారపోశానని శోభిత చెప్పారు. ఇలాంటి ప్రాజెక్ట్‌లో భాగం కావడమే ప్రతి నటి నిజమైన కల అని అన్నారు. సాధారణంగా సినిమాలలో ఫైటింగ్ సీన్లన్నీ హీరోలకే దక్కుతాయని, హీరోయిన్లకు మాత్రం కేవలం ఎమోషనల్ సీన్లు మాత్రమే వస్తుంటాయని తెలిపారు. కానీ ఈ చిత్రంలో మాత్రం ఆ ట్రెండ్ మారుతుందని, ఈ సినిమాలో వచ్చే సగం పోరాట సన్నివేశాల్లో తానే స్వయంగా నటిస్తున్నానని వెల్లడించారు. ‘వెట్టువం’లో తనకు డాన్స్ చేయడానికి, ఫైట్స్ చేయడానికి, చక్కటి అభినయం ప్రదర్శించడానికి చాన్స్ దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ అద్భుతమైన సినిమాను తెరపై ఎప్పుడెప్పుడు చూస్తానా అని తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

‘వెట్టువం’ కోసం నా సర్వస్వాన్ని ధారపోశా..

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.